
కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : గురువారం 29 ఆగస్టు 2024
సంపుటి: 14, సంచిక: 146, పేజీలు 7, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## ఇచ్ఛాపురంలో భూ ప్రకంపనలు



శ్రీకాకుళం ఆగస్ట్ 28 (నిఘా న్యూస్) ఇచ్ఛాపురం పరిసర ప్రాంతాల్లో బుధవారం తెల్లవారు జామున స్వల్ప భూకంపం సంభవించింది. అందరూ నిద్రిస్తున్న సమయంలో ఉదయం 3:45గంటలకు భూకంపం వచ్చింది. రెండు సెకన్ల పాటు..మిగతా 2లో

## ముగియనున్న ఆధార్ అప్‌డేట్



2



## ఏటా ఐదు లక్షల రోడ్డు ప్రమాదాలు

1.5 లక్షల మంది మరణిస్తుండగా మూడు లక్షల మంది గాయపడుతున్నారు
యుద్ధాల్లో కంటే ఎక్కువగా ప్రమాద మృతులు
కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన

2



## ఆర్ఎస్ఎస్ చీఫ్‌కు... టెర్రరిస్టుల హెచ్చరికలు

జడ్ ప్లస్ కేటగిరి భద్రతను అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజన్‌కు పెంపు

# జగన్ బొమ్మ తొలగింపు

### జగన్ ఫోటో ఉన్న 77 లక్షల సర్వే రాళ్ళు, 21లక్షల పాసు పుస్తకాలు రద్దు



- రివర్స్ టెండరింగ్ రద్దు, పాత పద్ధతిలోనే టెండర్లు
- అబ్కారీ శాఖ పునర్ వ్యవస్థీకరణ
- 2,771 కొత్త రేషన్ షాపుల ఏర్పాటుకు ఆమోదం
- వివాదాల్లో ఉన్న భూముల రిజిస్ట్రేషన్ నిలిపివేత
- మున్సిపల్ శాఖలో 269 సూపర్ న్యూమరీ పోస్టుల భర్తీ
- సాగు నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు అంగీకారం
- ఏపీ కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు



అమరావతి ఆగస్ట్ 28(నిఘా న్యూస్) సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. వైకాపా ప్రభుత్వం తీసుకొచ్చిన రివర్స్ టెండరింగ్ విధానాన్ని మంత్రివర్గం రద్దు చేసింది. పాత విధానంలోనే టెండర్లు పిలిచే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. అబ్కారీ శాఖ పునర్ వ్యవస్థీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ క్రమంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) రద్దుకు ఆమోదం తెలిపింది. పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫొటో తొలగింపు, సాగునీటి ..మిగతా 2లో



## దేశంలో 12 స్మార్ట్ పారిశ్రామిక వాడలు

### 28,602 కోట్ల పెట్టుబడితో పది లక్షల ఉద్యోగాలు

ఏపీలోని ఓర్వకల్లు-కొప్పర్తి, తెలంగాణలోని జహీరాబాద్‌కు ఛాన్స్
కేబినెట్ నిర్ణయాలు వెల్లడించిన కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ ఆగస్ట్ 28(నిఘా న్యూస్) ఉత్పత్తి రంగానికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. భారత్‌లో ఉత్పత్తి చేసేందుకు అనేక దేశాలు ముందుకొస్తున్నాయని, ఈ రంగంలో పెట్టుబడులు పెరుగుతున్నాయని అన్నారు. కేంద్ర కేబినెట్ సమావేశం బుధవారం జరిగింది. ఇందులో తీసుకున్న నిర్ణయాలను మంత్రి వెల్లడిరచారు. తయారీ రంగానికి మరింత ఊత మిచ్చేలా దేశంలోనే కొత్తగా 12 స్మార్ట్ పారిశ్రామిక నగరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా 10 లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుందని తెలిపారు. రూ.28,602 కోట్ల పెట్టుబడితో 10 రాష్ట్రాలలో, 12 కొత్త పారిశ్రామిక కారిడార్లను ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఓర్వకల్లు-కొప్పర్తి, తెలంగాణలోని జహీరాబాద్, రాజస్థాన్‌లోని జోధ్‌పుర్-పాలి, ఉత్తరా ఖండ్‌లోని ఖుర్పియా, పంజాబ్‌లోని రాజ్‌పురా-పాటియాలా, మహా రాష్ట్రలోని దిఘి, కేరళలోని పాలక్కడ్, యూపీలోని ఆగ్రా-ప్రయాగ్‌రాజ్, బిహార్‌లోని గయలో ఈ కారిడార్లను ఏర్పాటు చేయనున్నాం. ఈ ప్రణాళికలతో 10 లక్షల మందికి నేరుగా ..మిగతా 2లో

## గాంధీ విగ్రహాన్ని గాడ్సే పెడితే ఎట్లా ఉంటది?



తెలంగాణ తల్లి విగ్రహాన్ని రేవంత్ పెడితే అట్లా ఉంటది
తెలంగాణకు అక్కరలేని విగ్రహాలను తొలగిస్తాం
మరోమారు హెచ్చరించిన కేటీఆర్

హైదరాబాద్ ఆగస్ట్ 28(నిఘా న్యూస్) సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మండిపడ్డారు. సోనియాగాంధీని దెయ్యం, పిశాచి, బలి దేవత అని అన్న నువ్వా రాజీవ్ గాంధీ విగ్రహంపై ప్రేమ ఒలకబోసేది ..మిగతా 2లో

## సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం



భూమిపూజ నిర్వహించిన ముఖ్యమంత్రి
డిసెంబర్ 9న విగ్రహావిష్కరణ
పూజలో పాల్గొన్న సీఎం రేవంత్, మంత్రులు

హైదరాబాద్ ఆగస్ట్ 28(నిఘా న్యూస్) తెలంగాణ సచివాలయంలో డిసెంబర్ 9 నాటికి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటికే స్థలపరిశీలన చేసిన చోట విగ్రహం ఏర్పాటుకు పూనుకుంది. ఈ మేరకు బుధవారం భూమి పూజ నిర్వహించింది. సీఎం రేవంత్ రెడ్డి చేతుల విరీదుగా పక్రియ చేపట్టారు. వేదమంత్రాలుగా సాక్షిగా 11 గంటలకు రేవంత్ రెడ్డి భూమి పూజ నిర్వ హించారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, అధికారులు ..మిగతా 2లో

## కోల్‌కతా ఘటనతో... నేను భయపడ్డాను

నాగరిక సమాజం ఇలాంటివి అంగీకరించదు
తీవ్ర విచారం ప్రకటించిన రాష్ట్రపతి



న్యూఢిల్లీ ఆగస్ట్ 28(నిఘా న్యూస్) కోల్‌కతాలో జరిగిన సంఘటనపై రాష్ట్రపతి ముర్ము విచారం వ్యక్తం చేస్తూ, మహిళలపై ఇలాంటి అఘాయిత్యాలను ఏ నాగరిక సమాజంలోనూ అనుమతించలేమని రాష్ట్రపతి అన్నారు. సమాజం కూడా నిజాయితీగా, న్యాయంగా ఉండేందుకు ఆత్మపరిశీలన చేసుకోవాలి. 2012లో ఢిల్లీ నిర్భయ కేసు మరువక ముందే దేశంలో లెక్కలేనన్ని అఘాయిత్యాలు జరుగుతుం డటం బాధకరం ..మిగతా 2లో

## కబ్జాల తొలగింపు బాధ్యతను.. హరీష్ రావుకు అప్పగిద్దాం

### బాధ్యతలు తీసుకుంటే బీఆర్ఎస్ బండారం బయట పడుతుంది

- ప్రస్తుతం హైడ్రా బాధ్యతలు హైదరాబాద్‌కే పరిమితం
- పలువురు ఎమ్మెల్యేలు తమ ప్రాంతాలలోనూ కావాలని కోరారు
- ఆక్రమణల కూల్చివేతలపై వెనక్కి తగ్గేది లేదు
- చెరువుల పరిరక్షణ తమ తొలి ప్రాధాన్యత
- నా కుటుంబ కబ్జాలు ఉంటే తెలియచేయండి
- మీడియాతో ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ఆగస్ట్ 28 (నిఘా న్యూస్) హైదరాబాద్ మహానగరంలో హైడ్రా కూల్చివేతలపై రాజకీయ ప్రకంపనలు రేగుతున్న వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఎప్పటికీ వెనక్కి తగ్గదని పూర్తి స్పష్టత ఇచ్చారు. తన మొదటి ప్రాధాన్యత చెరువులను కాపాడటమేనని, పార్టీలతో సంబంధం లేదని చెప్పారు. హైడ్రా తన పని తాను చేసుకుంటూ పోతుందని ఆయన స్పష్టం చేశారు. ' ఓల్డ్ సిటీ కాదు ఏ సిటీ అయినా వెనక్కి తగ్గేది లేదు' అని హెచ్చరించారు. 'హైడ్రా హైదరాబాద్‌కు మాత్రమే ఇప్పటివరకు పరిమితం. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, చెరువులు నాళాలపై కూల్చివేతలకు ..మిగతా 2లో



## వడ్డీతో సహా చెల్లిస్తాను

నేను అసలే మొండిని..
నన్ను జగమొండిగా చేశారు
హైదరాబాద్ చేరుకున్న కవిత
ఘనంగా స్వాగతించిన పార్టీ శ్రేణులు

హైదరాబాద్ ఆగస్ట్ 28(నిఘా న్యూస్) బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు చేరుకు న్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో బిఆర్ఎస్ శ్రేణులు గజమాలతో స్వాగతించారు. లిక్కర్ స్కాం కేసులో ఢల్లీలోని తీహార్ ..మిగతా 2లో

## టీడీపీలో చేరనున్న మోపిదేవి

జగన్‌కు అత్యంత సన్నిహితుడని ప్రచారం
మోపిదేవి బాటలోనే మరో రాజ్యసభ ఎంపీ



2

## అక్టోబర్ 3 నుండి ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి వేడుకలు

పది రోజుల పాటు ఉత్సవాల నిర్వహణ



2

## ఎమ్మెల్యే మల్రె కాలేజీలకు నోటీసులు

ఫిర్యాదులపై ఆధారాల సేకరణ
పరిశీలించి నిర్ధారించుకుంటున్న హైడ్రా
తాజాగా ఎమ్మెల్యే మల్రె రాజశేఖర్ రెడ్డి కాలేజీలకు నోటీసులు



2

## జగన్ బొమ్మ తొలగింపు

మొదటి పేజీ తరువాయి...

సంఘాల ఎన్నికల నిర్వహణకు అంగీకారం తెలిపింది. పోలవరం ఎడమ కాలువ పనుల పునరుద్ధరణకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. ఈ పనుల్లో ప్రస్తుత గుత్తేదారు సంస్థనే కొనసాగించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వివాదాల్లోని భూముల రిజిస్ట్రేషన్ నిలిపివేతకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది.ఆంధ్రప్రదేశ్ సర్కార్ నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. రాష్ట్ర మున్సిపల్ శాఖలో 269 సూపర్ న్యూమరీ పోస్టుల భర్తీకి ఏపీ క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. అలాగే పౌరసరఫరాల శాఖకు సంబంధించి 2,771 కొత్త రేషన్ షాపుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు బుధవారం ఉదయం 11గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఏర్పాటైన క్యాబినెట్ ఈ నిర్ణయం తీసుకుంది. ఏపీ క్యాబినెట్ సమావేశంలో మరికొన్ని కీలక అంశాలపై చర్చ జరిగింది. గత ప్రభుత్వం తెచ్చిన రివర్స్ టెండరింగ్ విధానం రద్దు చేస్తూ ఏపీ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. దీన్ని ఒక నిరుపయోగమైన విధానంగా మంత్రులు వ్యాఖ్యానించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ విధానం సరికాదని, అందుకే రద్దు చేయాలంటూ తీర్మానించారు. అలాగే సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహణపై క్యాబినెట్‌లో చర్చ సాగింది. 2014లో చివరిసారిగా సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరిగాయి. మాజీ ముఖ్యమంత్రి జగన్ ఫొటోలతో కూడిన పాసు పుస్తకాల స్థానంలో కొత్తగా 21లక్షల పుస్తకాలను రైతులకు ఇచ్చేందుకు క్యాబినెట్ నిర్ణయించింది. అలాగే గత ప్రభుత్వం 77 లక్షల సర్వేరాళ్లపై ముద్రించిన ఫొటోలను చెరిపి వాటిని వినియోగించుకునే విషయం పైనా చర్చసాగింది. కొత్తగా 2,774రేషన్ షాపుల ఏర్పాటుపై క్యాబినెట్ ముందుకు ప్రతిపాదనలు వచ్చాయి. విజన్ 2047 రూపకల్పనపై పెద్దఎత్తున చర్చ జరిగింది. ఏపీలో కొత్త మద్యం పాలసీ తెచ్చే అంశంపైనా క్యాబినెట్ ముందుకు ప్రతిపాదనలు వచ్చాయి. ఉచిత ఇసుక విధానాన్ని సులభతరం చేసేందుకు తీసుకునే నిర్ణయాలపైనా క్యాబినెట్‌లో మంత్రులు, ముఖ్యమంత్రి చర్చించారు.

## ఇచ్ఛాపురంలో భూ ప్రకంపనలు

మొదటి పేజీ తరువాయి...

కంపించడంతో ప్రజలంతా తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఒక్కసారిగా నిద్రలోనుంచి లేచి వీధుల్లోకి పరుగులు తీశారు. కాసేపు ఏం జరిగిందో అర్థం కాక అయోమయానికి గురయ్యారు. భారీస్థాయిలో వచ్చి ఉంటే తమ పరిస్థితి ఘోరంగా ఉండేదని స్థానికులు చర్చించు కుంటున్నారు.

## ఎమ్మెల్యే మర్రి కాలేజీలకు నోటీసులు

**హైదరాబాద్ ఆగస్ట్ 28(నిఘా న్యూస్)** ఆక్రమణలపై వస్తున్న ఫిర్యాదులను పరిశీలించి, నిర్ధారించుకుంటున్న హైడ్రా నోటీసులు ఇస్తోంది. నేరుగా కూల్చివేతలకు దిగుతోంది. తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి హైడ్రా షాక్ ఇచ్చింది. మర్రి రాజశేఖర్ ఇంజినీరింగ్ కాలేజీలకు హైడ్రా నోటీసులు పంపింది. దుండిగల్‌లోని ఎంఎల్ఆర్ఐటీ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కాలేజీలను అక్రమంగా నిర్మించారంటూ హైడ్రా నోటీసులు పంపింది. వీటిని చిన్న దామెర చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో కట్టారంటూ ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో అధికారులు నోటీసులు పంపించారు. దీనిపై 15రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు. కాలేజీలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని లేనిపక్షంలో తగిన చర్యలు తప్పవంటూ రాజశేఖర్ రెడ్డిని హైడ్రా హెచ్చరించింది. దామెర చెరువులో నిర్మించిన మర్రి రాజశేఖర్ రెడ్డి కాలేజీలను ఇటీవల హైడ్రా బృందం పరిశీలించింది. వాటిని అక్రమంగా నిర్మించారంటూ అధికారులు నిర్ధారణకు వచ్చారు. అయితే గతంలో చిన్నదామెర చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన కొన్ని భవనాలను మున్సిపల్ అధికారులు ఇప్పటికే కూల్చివేశారు. ఇటీవల మరో బీఆర్ఎస్ నేత, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చెందిన విద్యాసంస్థలకు సైతం హైడ్రా నోటీసులు ఇచ్చింది. మేడ్చల్ జిల్లా నాడెం చెరువు బఫర్‌జోన్‌లో రాజేశ్వర్‌రెడ్డికి చెందిన అనురాగ్ విద్యాసంస్థలు, గాయత్రి ఎడ్యుకేషనల్ ట్రస్టు అక్రమ నిర్మించారంటూ నీటిపారుదల శాఖ ఫిర్యాదు మేరకు హైడ్రా నోటీసులు జారీ చేసింది. దీనిపై పోచారం ఐటీసీ పోలీసు స్టేషన్‌లో కేసు కూడా నమోద్కెంది. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్ పంచాయతీ కొర్రెముల రెవెన్యూ పరిధిలోని 813 సర్వే నంబర్‌లో ఈ నిర్మాణాలు ఉన్నాయి. అయితే నాడెం చెరువుకు 30మీటర్ల బఫర్‌జోన్ వదిలిపెట్టి నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా సదరు విద్యాసంస్థల యాజమాన్యం నిబంధనల్ని ఉల్లంఘించినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే పల్లా మాత్రం అక్రమంగా కేసులు పెట్టారని, న్యాయపరంగా ముందుకు వెళ్తానని హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేసిన హైకోర్టు నిబంధనల ప్రకారం హైడ్రా ముందుకు వెళ్లాలని సూచించింది. ఇదిలావుంటే రెవెన్యూ అధికారులు ఇచ్చిన నోటీసులపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కాలేజీ యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది. పిటిషన్లపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం.. వారం రోజుల వరకు కాలేజీలపై చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. వారం రోజుల్లో తహసీల్దార్ నోటీసులకు వివరణ ఇవ్వాలని విద్యాసంస్థలను ఆదేశించింది. కాలేజీల వివరణ కూడా విని చట్టప్రకారం తగిన నిర్ణయం తీసుకోవాలని తహసీల్దార్‌కు న్యాయస్థానం సూచించింది. చిన్నదామెర చెరువునకు చెందిన 8 ఎకరాల 24 గుంటల భూమి ఆక్రమణకు గురైందని.. సర్వే నెంబర్లు 489, 485, 458, 484, 492, 489 భూముల్లో భవనాలు, షెడ్స్, వాహనాల పార్కింగ్ నిర్మాణాలు చేపట్టారని, రోడ్ల నిర్మాణం కూడా చేపట్టారంటూ రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఏడు రోజుల్లో కాలేజీల్లో అక్రమ నిర్మాణాలను తొలగించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి నోటీసులు జారీ చేశారు. ఎంఎల్ఆర్ఐటీ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కాలేజీలకు ఇచ్చిన నోటీసులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఇప్పటి వరకు స్పందించలేదు. హైకోర్టులో దాఖలైన పిటిషన్ లో భాగంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరిలోని 13 చెరువుల ఆక్రమణలకు సంబంధించి వివరాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్లను కోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. కోర్టు ఆదేశాలతోనే రెవెన్యూ అధికారులు ఈ నోటీసులు జారీ చేశారు.

## ఆర్ఎస్ఎస్ చీఫ్‌కు... టెర్రరిస్టుల హెచ్చరికలు

**న్యూఢిల్లీ ఆగస్ట్ 28(నిఘా న్యూస్)** ఉగ్రవాదుల దుశ్చర్యలు, బెదరింపుల నేపథ్యంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ భద్రతను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మరింత పటిష్టం చేసింది. ప్రస్తుతం ఉన్న జడ్ ప్లస్ కేటగిరి భద్రతను అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ ల్కెజన్ కు పెంచింది. దీంతో కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సమానమైన భద్రత మోహన్ భగవత్‌కు లభిస్తుంది. భద్రతకు ముప్పు తలెత్తే అవకాశాలపై ఇంటెలిజెన్స్ బ్యూరో ఇచ్చిన తాజా నివేదక ప్రకారం మోహన్ భగవత్‌కు భద్రత పెంచాలని ఆగస్టు 16న తాజా ఆదేశాలు జారీ అయినట్టు అధికార వర్గాలు తెలిపాయి. గతంలో మోహన్ భగవత్ కొన్ని సెన్సిటివ్ ప్రాంతాల్లో పర్యటించినప్పుడు ఏఎస్ఎల్ ప్రోటోకాల్ కల్పించేవారు. ఇటీవల కొన్ని చోట్ల, ముఖ్యంగా బీజేపీయేతర రాష్ట్రాల్లో భగవత్ భద్రతలో అలసత్వాన్ని ఇంటిలిజెన్స్ గమనించింది. రాడికల్ ఇస్లామిస్ట్ గ్రూపులతో సహా వివిధ సంస్థల నుంచి ఆయనకు ముప్పు పెరిగినట్టు అంచనా వేసింది. ఈ నేపథ్యంలో భగవత్‌కు ఏఎస్ఎల్ ప్రోటోకాల్ భద్రత కల్పించాలని హోం మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఏఎస్ఎల్ భద్రత ప్రకారం జిల్లా యంత్రాంగం, పోలీలు, ఆరోగ్యం, ఇతర శాఖలు వంటి స్థానిక సంస్థలు సమష్టిగా భద్రత కల్పించాల్సి ఉంటుంది. భగవత్ ఏదైనా కార్యక్రమానికి వెళ్లాల్సి ఉంటే ముందుగానే ఒక బృందం సంఘటనా స్థలాన్ని పరిశీలించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాతే అక్కడికి వెళ్లేందుకు అనుమతిస్తారు.

# కబ్జాల తొలగింపు బాధ్యతను హరీష్ రావుకు అప్పగిద్దాం

మొదటి పేజీ తరువాయి...

తొలి ప్రాధాన్యత ఇస్తాం. నిబంధనలు పాటించని భవనాలను కూల్చివేస్తాం. తొలి కూల్చివేత మొదలు పెట్టిందే కాంగ్రెస్ నేత పల్లం రాజు నుంచేనని అన్నారు. కేటీఆర్ ఫామ్ హౌస్‌కి అనుమతి సర్పంచి నుంచి తీసుకున్నాం అని అంటున్నారు. సర్పంచ్ ఎలాంటి అధికారిక అనుమతులు ఇవ్వరని మున్సిపల్ మంత్రిగా పనిచేసిన కెటిఆర్‌కు తెలియదా అన్నారు. జన్వాడ ఫామ్‌హౌస్ లీజుకు తీసుకున్నట్లు అఫిడవిట్‌లో కేటీఆర్ ఎందుకు ప్రస్తావించలేదు. నిర్మాణాలకు అధికారులే అనుమతి ఇస్తారు. సర్పంచ్‌లు కాదని పదేళ్లు మంత్రిగా పనిచేసిన ఆయనకు తెలియదా, నా కుటుంబం కబ్జా చేసినట్లు కేటీఆర్ చూపిస్తే దగ్గరుండి కూల్చివేయిస్తా. విద్యా సంస్థల ముసుగులో కబ్జా చేస్తే ఊరుకోం అన్నారు. హైడ్రా కూల్చివేతలపై ఒత్తిళ్లు వస్తున్నాయి. అయినా ఎదుర్కొంటాం.. వెనక్కి తగ్గేది లేదని సీఎం వ్యాఖ్యానించారు.ప్రజా ప్రయోజనాల కోసమే కూల్చివేతలు జరుగుతున్నాయి. గత పదేళ్లలో చెరువులను, నాలాలను కబ్జా చేసి కట్టినందుకు ఎమ్మెల్యేలను పార్టీ నుంచి కేసీఆర్ సస్పెండ్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ లభించడంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. కేవలం ఐదు నెలల్లో కవితకు బెయిల్ ఎలా వచ్చిందని సందేహం వ్యక్తం చేశారు. మనీష్ సిసోడియాకు బెయిల్ రావడానికి 15 నెలలు సమయం పట్టిందని, సీఎం కేజీవ్రాల్‌కు ఇప్పటికీ బెయిల్ రాలేదని ఆయన ప్రస్తావించారు. కవితకు ఇంత త్వరగా బెయిల్ రావడానికి బీజేపీ మద్దతు ఉందని అనుకుంటున్నట్టు రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఎంపీ ఎన్నికల్లో బీజేపీ కోసం బీఆర్ఎస్ పని చేసిందని, 8 సీట్లలో బీజేపీ గెలవడానికి హరీష్ రావు పనిచేశారని విమర్శించారు. బీజేపీ – బీఆర్ఎస్ ఒప్పందం ప్రకారమే కవితకు బెయిల్ వచ్చిందని అన్నారు. అక్రమ కట్టడాలపై ప్రజా కోర్టులోనే తేల్చుకుందామని రేవంత్ రెడ్డి అన్నారు. నా కుటుంబ సభ్యులకు చెందిన అక్రమ కట్టడాలు ఉంటే ఆధారాలు తీసుకుని రావాలి. నేను కేటీఆర్ ఫామ్ హౌస్ అక్రమ కట్టడం అని ఆధారాలతో అక్కడికి వెళ్లాను. కేటీఆర్‌కి దమ్ముంటే నా కుటుంబ సభ్యులు లేదా నావి అక్రమ కట్టడాలు ఉంటే ఆధారాలతో రావాలి. 111 జీవోపై సుప్రీంకోర్టు, ఎన్జీటీ మార్గదర్శకాలను పాటిస్తున్నాం. చెరువులు, కుంటలలో కొన్ని భవనాలు కట్టుకోవడానికి సుప్రీంకోర్టు మినహాయింపు ఇచ్చింది. సెక్రటేరియెట్, జీహెచ్ఎంసీ లాంటి భవనాలకు సుప్రీంకోర్టు అనుమతి ఉంది. రాయదుర్గంలో కూల్చివేత సరైనదే. ఆ భూమి ప్రభుత్వ భూమి' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ కొడంగల్‌కు వెళ్తానంటే స్వాగతిస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేటీఆర్ కొడంగల్‌కు వెళ్లి అక్కడ రైతులతో మాట్లాడాలి. కేటీఆర్‌ను వాళ్ల తండ్రి కేసీఆర్ నమ్మడు. కర్ణాటకలో వాల్మీకి స్కామ్‌తో మాకు సంబంధం లేదు. తెలంగాణ ఖాతాలు ఉన్నంత మాత్రాన మాకు సంబంధం ఉంటుందా?. వాల్మీకి స్కామ్‌లో బీఆర్ఎస్ నేతలకే లింకులు ఉండొచ్చు. డ్రగ్స్ కోసం కొంతమంది బీఆర్ఎస్ నేతలు బెంగుళూరు వెళ్లడం అందరికీ తెలిసిందేనని సీఎం అన్నారు. నేను రేవంత్ రెడ్డినని, తనకు, కేసీఆర్‌కు పోలిక ఏంటి సీఎం అన్నారు. ' నేను కొడంగల్, కోస్గి, కొండారెడ్డి పల్లికి మాత్రమే హెడ్‌ను కాదు. రాష్ట్రానికి హెడ్‌ను నేను రాష్ట్రానికి ముఖ్యమంత్రిని. కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడు. ఆయన బయటకు రావాలి ప్రజల కోసం పోరాటం చేయాలి. కేసీఆర్‌కు ప్రతిపక్ష నాయకుడు హోదాలో జీతాలు ఇస్తున్నాం. జీతం తీసుకుంటున్నందుకు ప్రజల్లో తిరగాలి. ప్రభుత్వ వ్యవస్థలను వాడుకుంటున్న ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ పనిచేయక పోతే ఎలా అని సీఎం పేర్కొన్నారు.రుణమాఫీపై ధర్నాలు చేసేది బీఆర్ఎస్ కార్యకర్తలేనని, బీఆర్ఎస్ ధర్నాల్లో రైతులు లేరని, వాళ్ల పార్టీ కార్యకర్తలే ఉన్నారని విమర్శించారు. 'హరీష్ రావు, కేటీఆర్ రాష్ట్రంలోని అన్ని గ్రామాలు తిరిగి రైతుల లిస్టు తయారు చేసి కలెక్టర్లకు ఇచ్చి పదేళ్లు చేసిన పాపాలను కడుక్కోవాలని సేచించారు. పార్టీలో చేరేవారు మా పాలన నచ్చి చేరుతున్నారు. మేము ఎవరిని భయపెట్టి పార్టీలో చేర్చుకోవడం లేదు. మాకు కావలసినంత బలం ఉంది. చెరువులపై హరీష్ రావుకు మంచి అవగాహన ఉంది. అందుకే ఆయన హయాంలో కమిషన్ కాకతీయ వచ్చింది. చెరువుల కబ్జాలపై నిజనిర్ధారణ కమిటీ వేద్దాం. హరీష్ రావును ముందు పెడదాం. ఎవరి కబ్జాలు ఏంటో అప్పుడు తేలుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.హరీష్ రావు దొంగ అని తనకు తెలుసునని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'రుణమాఫీపై హరీష్ రావు చేసిన సవాల్‌కు కట్టుబడి లేడు. రాజీనామా చేయకుండా హరీష్ రావు పారిపోయారు. ఓడిపోయిన దొంగ హరీష్ రావు. రుణమాఫీ అనేది నా కమిట్మెంట్ నేను చెప్పాను చేసి తీరాను. ఇచ్చిన హామీలపై మూడు పార్టీలు బహిరంగ చర్చలు జరుపుదాం. అన్ని పార్టీల మేనిఫెస్టోలపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెట్టి చర్చిద్దాం. కేసీఆర్ అసెంబ్లీకి రావాలి. అప్పుడు కూడా పారిపోవద్దు. ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. రుణమాఫీ కాలేదు అంటే కేటీఆర్, హరీష్ రావు గ్రామాలు తిరగాలి. రాష్ట్రంలో అన్ని గ్రామాలు తిరిగి రైతుల ఖాతాలను లిస్టు తయారు చేసి కలెక్టర్లకి ఇవ్వాలి.

## అక్టోబర్ 3 నుండి... ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి వేడుకలు

**విజయవాడ ఆగస్ట్ 28(నిఘా న్యూస్)** ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఈయేడు ఘనంగా నిర్వహించాలని పాలక మండలి నిర్ణయించింది. పది రోజుల పాటు వేడుకలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరిగే వేడుకల్లో అమ్మవారిని రోజుకో రూపంలో అలంకరిస్తారు. ఈ మేరకు ఏర్పాట్లు చేసేందుకు సన్నాహాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో శరన్నవరాత్రి ఉత్సవాల ముహూర్తం ఖరారు చేశారు. మొదటిరోజైన అక్టోబర్ 3వ తేదీన అమ్మవారు బాలా త్రిపురసుందరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారు. 4వ తేదీన గాయత్రీదేవిగా, 5వ తేదీన అన్నపూర్ణ దేవిగా అమ్మవారు దర్శనమిస్తారు. 6వ తేదీన లలితా త్రిపుర సుందరీదేవిగా, 7వ తేదీన మహాచండీ అలంకారంలో, 8వ తేదీన మహాలక్ష్మీ దేవి గా దర్శనమిస్తారు. 9వ తేదీన సరస్వతి దేవిగా దర్శనమిస్తారు. 10వ తేదీన దుర్గాదేవిగా, 11వ తేదీన న మహిషాసురమర్దినిగా, 12వ తేదీన రాజరాజేశ్వరీ దేవిగా అమ్మవారు దర్శన మిస్తారు. భక్తులకు ఇబ్బంది లేకుండా దసరా ఉత్సవాల కోసం ఆలయంలో పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో రామారావు తెలిపారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై జరిగే దేవీ శరన్నవ రాత్రులకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు తరలి రానున్నారు. సగటున ప్రతి రోజు లక్షమంది భక్తులు అమ్మవారి దర్శనం చేసుకుంటారు. అమ్మవారి జన్మనక్షత్రమైన మూలనక్షత్రం రోజు సరస్వతీదేవి అలంకారంలో అమ్మవారు దర్శనం ఇస్తారు. అక్టోబర్ 9వ తేదీన సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. ఈ ఏడాది ఉత్సవాల నిర్వహణ కోసం ఇప్పటికే అధికారులు ఏర్పాట్లు ప్రారంభించారు. క్యూలైన్ల ఏర్పాటుతో పాటు భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. దసరా ఉత్సవాల నేపథ్యంలో 10 రోజుల పాటు ప్రత్యేక దర్శనాలను రద్దు చేస్తారు. గర్భగుడి దర్శనానికి అనుమతించరు. కేవలం ప్రోట్రోకాల్ కలిగిన వ్యక్తులకు మాత్రమే ప్రత్యేక దర్శనం కల్పిస్తారు. సామాన్య భక్తులకు లిఫ్ట్ సౌకర్యం అందుబాటులో ఉండదు. కేవలం వృద్ధులు, ఆలయ సిబ్బందికి లిఫ్ట్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. కొండకింద నుంచి పైకి క్యూలైన్‌లో వెళ్లాల్సి ఉంటుంది. బస్సు మార్గంలో కొండపైకి సగం వరకు చేరుకోవచ్చు. అక్కడి నుంచి నడక ద్వారా క్యూలైన్‌లోకి ప్రవేశించాలి. వీఐపీ వాహనాలను సైతం కొంతవరకు అనుమతిస్తారు. ప్రసాదం కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లను చేయనున్నారు.

## సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం

మొదటి పేజీ తరువాయి...

పలుమార్లు చర్చించి సచివాలయంలో పోర్టికోకు ఎదురుగా విగ్రహం ఏర్పాటుకు నిర్ణయించారు. మెయిన్ గేట్ నుంచి భవనం లోపలకు వెళ్ళే క్రమంలో అందరికీ కనిపించేలా దాన్ని రూపొందిస్తున్నారు. అక్కడే ఇవాళ భూమి పూజ జరిగింది. దీన్ని శరవేగంగా డిసెంబర్ 9 నాటికి పూర్తి చేయాలి ప్రభుత్వం సంకల్పించింది. 2009లో డిసెంబర్ 9న అప్పటి కేంద్ర హోంమంత్రి చిదంబరం తెలంగాణ ఇస్తున్నట్టు ప్రకటించారు. అందుకే ఆ తేదీన విగ్రహావిష్కరణ చేయాలని నిర్ణయించారు. జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఆర్టిస్టులు, తెలంగాణకు చెందిన కళాకారులు రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహాలను పరిశీలించిన తర్వాత ఫైనల్ విగ్రహాన్ని ఖరారు చేయనున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే ఉంటుందంటున్నారు. విగ్రహం తెలంగాణ సంస్కృతి చాటి చెప్పేలా ఉంటుందని చెబుతున్నారు. తెలంగాణ ప్రజల దయాగుణం, త్యాగనిరత, మహిళల రూపం అన్నీ కలిసేలా రూపొందించనున్నారు. దసరా వరకు మంచిరోజులు లేవని వేదపండితులు చెప్పడంతోనే ఇప్పుడు హడావుడిగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంకల్పం, పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఉండదని తెలంగాణ ఉద్యమకారులు నిరూపించారన్నారు. సోనియమ్మ మాట ఇస్తే అది శిలాశాసనమని తెలంగామ రాష్ట్ర ఏర్పాటు నిరూపిచిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చారని గుర్తు చేశారు. పదేళ్లు పరిపాలన చేసిన వారు తెలంగాణ తల్లిని తెరమరుగు చేశారని విమర్శించారు. నేనే తెలంగాణ.. తెలంగాణనే నేను అనే విధంగా గత పాలకులు వ్యవహరించారని ధ్వజమెత్తారు. ప్రజాప్రభుత్వం అలాంటి విధానాలకు వ్యతిరేకమని స్పష్టం చేశారు. సచివాలయం తెలంగాణకు, తెలంగాణ ప్రజలకు గుండెకాయలాంటిదని అందుకే అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. గత పాలకులు పదేళ్లు సచివాలయంలోకి ప్రజలకు ప్రవేశం కల్పించలేదని తెలిపారు. అదే కాకుండా సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసేందుకు వారికి మనసు రాలేదని ఆరోపించారు. ట్యాంక్ బండ్ నలువైపులా ఎంతో మంది ప్రముఖుల విగ్రహాలు ఉన్నాయని గుర్తు చేసిన రేవంత్ రెడ్డి. దేశం కోసం ప్రాణాలు అర్పించిన రాజీవ్ గాంధీ విగ్రహం లేకపోవడం లోటుగా కనిపించిందని అభిప్రాయపడ్డారు. మేధావుల సూచన మేరకే సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీన్ని వివాదం చేసేందుకే తెలంగాణ తల్లి విగ్రహంతో ముడి పెట్టారని ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉండి వాళ్లు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయలేదని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రారంభిస్తామని ఇప్పటికే రేవంత్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా విగ్రహం ఏర్పాటుకు ఇవాళ రేవంత్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు ఇవాళ శుభ దినమని పేర్కొన్నారు. పదేళ్ల నుంచి తెలంగాణ తల్లి తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. 2004 కరీంనగర్‌లో తమ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ మాట ఇచ్చారని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తరువాత అనేక రకాలుగా వెనుకబడ్డారన్నారు. తెలంగాణ తల్లిని వెనక్కి నెట్టి వారే సర్వం అన్నట్లు గత పాలకులు వ్యవహరించారన్నారు. ముళ్ళ కంచె ఏర్పాటు చేసుకొని రాజ భోగం అనుభవించారన్నారు. అది ఒకప్పుడు ఘడీల భవనమని, ఇప్పుడు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవనమని పేర్కొన్నారు. పదేళ్లు ముఖ్యమంత్రి , మంత్రులు ఎవరూ అందుబాటులో లేరని., అసలు సచివాలయంలోకి సామాన్యులకు ఎంట్రీయే లేదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వేల కోట్లు ఖర్చు చేసి సచివాలయం నిర్మించిన వాళ్లకు కోటి రూపాయలు పెట్టి తెలంగాణ తల్లి విగ్రహం పెట్టలేకపోయారని రేవంత్ విమర్శించారు. దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన రాజీవ్ గాంధీ విగ్రహం సచివాలయం ఎదురుగా పెట్టాలని నిర్ణయించామని తెలిపారు. సచివాలయం ఎదురుగా ఖాళీ స్థలంలో కొంతమంది తమ కోసం ఆపారన్నారు. తెలంగాణ తల్లి అంటే దర్పం, పోరాట పటిమకు స్ఫూర్తి అని రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణ తల్లి దొరల కోటలో బందీ కావొద్దన్నారు.

## టీడీపీలో చేరనున్న మోపిదేవి

**అమరావతి ఆగస్ట్ 28(నిఘా న్యూస్)** లోక్‌సభ ఎన్నికల్లో, అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి చవి చూసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలువురు నేతలు ఆ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. మొన్నటికి మొన్న ఏలూరు మున్సిపల్ ఛైర్‌పర్సన్ నూర్జహాన్ దంపతులు పార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. తాజాగా మోపిదేవి వెంకట రమణ. తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన బాటలోనే ఆ పార్టీకి చెందిన మరో రాజ్యసభ సభ్యుడు సైతం తన పదవిని అర్ధాంతరంగా వదులుకునేందుకు సిద్ధమయ్యారని సమాచారం. పారిశ్రామిక వేత్తగా ఉన్న ఆ ఎంపీ సైతం తన సభ్యత్వానికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది. గత ఆదివారం హైదరాబాద్‌లో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడితో వైసీపీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణతోపాటు ఆ పారిశ్రామికవేత్త భేటీ అయినట్లు సమాచారం. వైసీపీ రాజ్యసభ సభ్యులు టీడీపీలో చేరడానికి చంద్రబాబు కేబినెట్‌లోని ఓ మంత్రి కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తుంది. వైసిపి అగ్రనాయకత్వంతో సరిపడకనే తాను పార్టీ మారుతున్నట్టు మోపిదేవి వెంకట రమణ స్పష్టం చేశారు. అలాగే పార్టీలో తాజాగా నెలకొన్న పరిణామాలపై ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం రాజ్యసభ పదవికి మోపిదేవి వెంకటరమణ రాజీనామా చేయనున్నారు. అందుకు సంబంధించిన లేఖను ఢిల్లీలో రాజ్యసభ ఛైర్మన్‌కు ఆయన స్వయంగా అందజేయనున్నారు. అనంతరం వైసీపీకి ఆయన రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పారిశ్రామికవేత్త అయిన రాజ్యసభ సభ్యుడు సైతం మోపిదేవితో పాటు రాజీనామా లేఖను సభ ఛైర్మన్‌కు అందజేయనున్నారని తెలుస్తుంది. పార్టీలోని కీలక నేతలు అనుకున్నవారంతా ఇలా ఒకొక్కరుగా పార్టీ వీడడం పార్టీతోపాటు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్‌కు సైతం బిగ్ షాక్ అనే ఓ చర్చ పార్టీ శ్రేణుల్లో అంతర్గతంగా సాగుతున్నట్లు తెలుస్తుంది. మోపిదేవి త్వరలోనే శ్రేణులతో సమావేశమై రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించనున్నారు. బాపట్ల జిల్లాకు కీలక నేతగా ఉంటూ వస్తున్న మోపిదేవి వెంకటరమణ ఇప్పుడు రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. అనుచరలతో సమావేశం అనంతరం, చంద్రబాబు అపాయింట్‌మెంట్ ఇచ్చిన తేదీని మీడియాకు చెప్పనున్నారు. అక్రమాస్తుల కేసులో జగన్‌తోపాటు జైలుకు వెళ్లి వచ్చిన మోపిదేవి వెంకటరమణ రాజీనామా చేయడం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల రాజకీయాలను షేక్ చేస్తోంది. వైసీపీ పేరుకో బీసీల పార్టీ అంటు జపం చేస్తోందని కానీ అక్కడ ఆ పరిస్థితి లేదని మోపిదేవి అంటున్నారు. మరోవైపు టీడీపీలోకి వచ్చేస్తే ఎలాంటి ప్రయార్టీ ఉంటుందనే డిస్కషన్ కూడా జరిగినట్టు చెబుతున్నారు. మంత్రివర్గంలో చోటు ఇవ్వాలని మోపిదేవి అడిగితే, ఒకే జిల్లా నుంచి ఇద్దరికి మంత్రి పదవులు ఇబ్బంది అవుతుందని చెప్పినట్టు తెలుస్తోంది. ఇప్పటికే అనగాని సత్యప్రసాద్ మంత్రిగా ఉన్నారు. ఇప్పుడు అదే జిల్లా నుంచి మోపిదేవికి మంత్రి పదవి ఇవ్వడం కుదరదని చెప్పిసినట్టు సమాచారం. అయితే రాజ్యసభను రెన్యువల్ చేసేందుకు మాత్రం అంగీకరించిందనే టాక్ నడుస్తోంది. కాంగ్రెస్‌లో కీలక నేతగా ఎదిగిన మోపిదేవి వెంకటరమణ జగన్‌తో పాటు జైలుకు వెళ్లి వచ్చారు. అనంతరం వైసీపీలో చేరి అక్కడ కూడా తన పట్టు నిలుపుకున్నారు. ఎమ్మెల్సీగా ఎన్నికై మంత్రిగా కూడా పని చేశారు. తర్వాత మారిన రాజకీయ పరిణామాలతో ఆయనను పార్టీ రాజ్యసభకు పంపించింది.

## కోల్‌కతా ఘటనతో నేను భయపడ్డాను

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. కోలకతా లో జరిగిన మరో అత్యంత దారుణమైన, హేయమైన చర్య అని రాష్ట్రపతి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్యపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తొలిసారిగా స్పందించారు. తీవ్ర విచారం వ్యక్తం చేసిన రాష్ట్రపతి, ఈ ఘటన ఎంతో వేదనకు గురిచేసిందని, విషయం తెలిసి భయపడ్డానని ఓ వార్తా సంస్థకి ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు. భారతీయ కూతుళ్లపై ఇలాంటి అకృత్యాలను ఏ నాగరిక సమాజం సహించదన్నారు. ఇప్పటికైనా ఈ దుర్మార్గాలను ఆపాలని ఆమె పిలుపునిచ్చారు.

## ఏటా ఐదు లక్షల రోడ్డు ప్రమాదాలు

**న్యూఢిల్లీ ఆగస్ట్ 28(నిఘా న్యూస్)** పెద్ద సంఖ్యలో రోడ్డు ప్రమాద మరణాలపై కేంద్రమంత్రి గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. యుద్ధాలు, ఉగ్రవాదం, నక్సలిజం ఘటనల్లో మరణాల కంటే రోడ్డు ప్రమాదాల్లోనే మృతుల సంఖ్య ఎక్కువగా ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. దేశంలో ఏటా లక్షల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్న ఆయన, రోడ్డు ఇంజినీరింగ్‌లో లోపాల కారణంగానూ అనేక యాక్సిడెంట్లు జరుగుతున్నాయన్నారు. ఫిక్కీ రోడ్ సేఫ్టీ అవార్డ్స్, కాంక్లేవ్ 2024లో పాల్గొన్న గడ్కరీ ఈ విధంగా వ్యాఖ్యానించారు. 'యుద్ధాలు, ఉగ్రవాదం, నక్సలిజం ఘటనల్లో కంటే రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారు. దేశంలో ఏటా ఐదు లక్షల రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. 1.5 లక్షల మంది మరణిస్తున్నారు. మూడు లక్షల మంది గాయపడుతున్నారు. తద్వారా దేశ జీడీపీకి మూడు శాతం నష్టం వాటిల్లుతోంది. రోడ్డు ప్రమాదాలకు డ్రైవర్లను బలిపశువులను చేస్తారు. కానీ, రోడ్డు ఇంజినీరింగ్‌లోనూ (డీపీఆర్) లోపాలున్నాయని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. దేశంలోని అన్ని హైవేలకు సేఫ్టీ ఆడిట్ నిర్వహించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే, లైనులో వెళ్లే క్రమశిక్షణ పాటించాలన్నారు. అంబులెన్సులు, వాటి డ్రైవర్లకు ప్రత్యేక కోడ్‌లను ఇచ్చేందుకు తమ మంత్రిత్వశాఖ సిద్ధమవుతోందని అన్నారు. రోడ్డు ప్రమాదాల సమయంలో బాధితులను రక్షించేందుకు వేగంగా స్పందించడంతో పాటు,కట్టర్ల వంటి అధునాతన పనిముట్లను వాడకంలో వారికి శిక్షణ ఇస్తామన్నారు.

## ముగియనున్న ఆధార్ అప్‌డేట్

**న్యూఢిల్లీ ఆగస్ట్ 28 (నిఘా న్యూస్)** ప్రతి పనికి ఆధార్ తప్పనిసరి కావడంతో తప్పులు లేకుండా ఆధార్ నమోదు చేసుకోవాల్సి వస్తోంది. ఆధార్ ఒక్కసారి తీసుకుంటే సరిపోదు. ఆధార్ కార్డులో ఏవైనా తప్పులున్నా లేదా అడ్రస్ చేంజ్ చేసుకోవా లన్నా, ఫోన్ నంబర్ మార్చుకోవాలన్నా కుడా ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే, ఇప్పటిదాకా కేంద్రం ఫ్రీగా ఆనర్లైన్లో ఆధార్ అప్డేట్ చేసుకునే సదుపాయం కల్పించింది. దీని గడువు త్వరలోనే ముగియనుంది. సెప్టెంబర్ 14 నాటికి ఫ్రీ ఆధార్ అప్డేట్ గడువు ముగియనుంది.

## గాంధీ విగ్రహాన్ని గాడ్సే పెడితే ఎట్లా ఉంటది?

మొదటి పేజీ తరువాయి...

అని విమర్శించారు. దొడ్డి దారిన పీసీసీ ప్రెసిడెంట్ అయ్యి ఇవాళ రాజీవ్‌గాంధీ విరీద నువ్వు ఒలకబోస్తున్న కపట ప్రేమ అసలు రంగు అందరికీ తెలుసని అన్నారు. నీ ఆలోచనల్లో కుసంస్కారం,నీ మాటలు అష్ట వికారం అని సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి కోసం నిర్ణయించిన స్థలంలో కాంగ్రెస్ నాయకుల విగ్రహాలు ఏంటని అడిగితే కారుకూతలు కూస్తావా అని నిలదీశారు. తెలంగాణ ఉద్యమం గుండెల్లో గునపాలు దించిన నీ చేతులతో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టినా అది అవమానమే అని విరుచుకుపడ్డారు. గాంధీ విగ్రహం గాడ్సే పెడితే ఎట్లుంటదో అట్లుంటది అని ఎద్దేవా చేశారు. తెలంగాణకు అక్కరకు రాని వాళ్ల బొమ్మలను తొలగిస్తాం అని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని మళ్లీ చెబుతున్నాం.. రాసి పెట్టుకో అని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణ తల్లిని సమున్నతంగా ప్రతిష్ఠిస్తామని స్పష్టం చేశారు. కాగా, బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతున్నందుకే ఎమ్మెల్సీ కవితకు బెయిల్ ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలపైనా కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్‌పై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తమ దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు.

## దేశంలో 12 స్మార్ట్ పారిశ్రామిక వాడలు

మొదటి పేజీ తరువాయి...

ఉద్యోగాల కల్పన. మరో 30లక్షల మందికి పరోక్షంగా ఉపాధి లభించనుంది. ఈ కారిడార్లు దాదాపు రూ.1.52 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తాయని వివరించారు. కడప జిల్లా కొప్పర్తిలో పారిశ్రామిక హబ్ కింద 2,596 ఎకరాలను అభివృద్ధి చేస్తాం. దీని కోసం రూ.2,137కోట్లను ఖర్చు చేయనున్నాం. ఈ హబ్‌తో 54వేల మందికి ఉపాధి లభిస్తుంది. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 2,621 ఎకరాల్లో పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేస్తాం. ఇందుకోసం రూ.2,786కోట్లు వెచ్చించనున్నాం. దీంతో 45 వేల మందికి ఉపాధి అవకాశాలు అందుతాయి. వీటితో రాయలసీమకు లబ్ధి చేకూరనుందని అన్నారు.

## వడ్డీతో సహా చెల్లిస్తాను

మొదటి పేజీ తరువాయి...

జైల్లో ఉన్న కవిత దాదాపు ఐదున్నర నెలల తర్వాత హైదరాబాద్ కు వచ్చారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు దగ్గర బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ఫ్లెక్సీలతో ఆమెకు ఘనస్వాగం పలికారు. కవిత వెంట ఆమె భర్త అనిల్, కేటీఆర్, హరీశ్ రావు పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. ఎయిర్ పోర్టు నుంచి నేరుగా ఆమె నివాసానికి వెళ్లారు. లిక్కర్ స్కాం కేసులో ఈడీ, సీబీఐ కేసుల్లో ఆగస్ట్ 27న సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. 153 రోజులు జైల్లో ఉన్న కవిత 27న రాత్రి 8గంటల 10 నిముషాలకు జైలు నుంచి విడుదల అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కవిత న్యాయం గెలిచిందని తన పోరాటం కొనసాగుతుందన్నారు. ఎప్పటికైనా నిజమే గెలుస్తుందని వ్యాఖ్యానించారు. తనను ఇబ్బంది పెట్టిన వాళ్లకు వడ్డీతో సహా చెల్లిస్తానని చెప్పారు. 28న ఉదయం లిక్కర్ స్కాం కేసులో కవిత ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టుకు వర్చువల్ గా హాజరయ్యారు. సీబీఐ దాఖలు చేసిన చార్జ్ షీట్ పై విచారణ జరిగింది. క్వాలిటీ డాక్యుమెంట్స్ ఇవ్వాలని నిందితుల తరపు న్యాయవాదులు కోరారు. దీంతో తదుపరి విచారణను సెప్టెంబర్ 11కు వాయిదా వేసింది కోర్టు.

## కాంగ్రెస్ నేత బాలయ్య మృతి

### ఉప్పల్ కార్పొరేటర్ నివాళులు



**ఉప్పల్, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** ఉప్పల్ ఓల్డ్ భరత్ నగర్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలయ్య మృతి పార్టీ కి తీరని లోటు అని ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ఆయన చేసిన సేవలు మరువలేనిదన్నారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి దేవుడు మనోధైర్యం కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు.

## మాదక ద్రవ్యాలకు బానిస కావద్దు

### డిఎస్పి చంద్రభాను




**ఇల్లందు, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** ఎస్పి రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు సత్యనారాయణపురం లో డీఎస్పీ.సీఐ. ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. దీనిలో భాగంగా 50 ద్విచక్ర వాహనాలకు సంబంధించిన కాగితాలను పరిశీలించారు. కాగితాలు లేని ద్విచక్ర వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలకు బానిసలై ఆరోగ్యాలు నాశనం చేసుకోవద్దన్నారు. ఇటీవల వచ్చిన కొత్త చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా గ్రామాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ బత్తుల సత్యనారాయణ. ఎస్సైలు నాగుల్ మీరా సూర్యతో పాటు కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**ఉప్పల్, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** లైన్ల షిఫ్టింగ్, జిహెచ్ఎంసి రోడ్డు వైన్డింగ్ పనుల కారణంగా ఈనెల 29వ తేదీ గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఉప్పల్ భగాయత్ ఏఈబి. కిరణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనను తెలిపారు. 11 కెవి రామ్ రెడ్డి నగర్ ఫీడర్ ఉప్పల్ సబ్ స్టేషన్ పరిధిలోని బాలకృష్ణ నగర్ కెసిఆర్ నగర్ సాయికృష్ణ కాలనీ, శ్రీ రామ కాలనీ, వెంకట సాయి నగర్, శ్రీనగర్ కాలనీ, అన్నపూర్ణ కాలనీ, సాబేర కాలనీ, కురుమ నగర్, సత్యా నగర్, లక్ష్మీ శ్రీకాంత్ నగర్, కేటీఆర్ నగర్, భరత్ నగర్ రోడ్-10, కామాక్షి పురం, వాసవి నగర్, రామ్ రెడ్డి, కామాక్షి పురం రామంతపూర్ తదితర ప్రాంతాల్లో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అలాగే 11 కె.వి. లక్ష్మీనారాయణ కాలనీ ఫీడర్ పరిధిలో టీ.వీ. కాలనీ, గాంధీ నగర్, నేతాజీ నగర్, అరవింద్ నగర్, శ్రీ రమణపురం, కేటీఆర్ కాలనీ, జనప్రియ అపార్ట్మెంట్స్, జిహెచ్ఎంసి డంపింగ్ యార్డ్, తదితర ప్రాంతాలలో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు, వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.

## ప్రారంభానికి నోచుకోని ఆదర్శ మార్కెట్



**ఓల్డ్ మలక్ పేట్, ఆగస్ట్, 28(నిఘా న్యూస్):** గత ప్రభుత్వం నిర్మించిన ఆదర్శ మార్కెట్ నిరుపయోగంగా మారింది. ఓల్డ్ మలక్ పేట్ డివిజన్ పరిధిలో మటన్ మార్కెట్ స్థలంలో రూ.50 లక్షల వ్యయంతో పదేళ్ల కిందట ఆదర్శ మార్కెట్ నిర్మించారు. 300 గజాల విస్తీర్ణంలో రెండు అంతస్తులతో మార్కెట్ నిర్మాణాన్ని చేపట్టారు. పదేళ్లుగా ఈ మార్కెట్ ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. ప్రస్తుతం కింది అంతస్తులు మాంసం దుకాణాలు నడుస్తున్నాయి. మార్కెట్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది.

## పూడూరులో మెడిసిటీ క్లినిక్ ప్రారంభం



**మేడ్చల్, ఆగస్ట్ 28 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండలం పూడూరు గ్రామంలో మెడిసిటీ హాస్పటల్ సీఈఓ లినిష్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ బాబు యాదవ్ మెడిసిటీ క్లినిక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యాన్ని మరింత చేరువ చేస్తూ నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు కృషి చేసేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడిసిటీ హాస్పిటల్ జిఎం సత్యం రెడ్డి,రత్నం,వార్డు సభ్యులు వెంకటేష్ గౌడ్, దేవేందర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, వెంకటాద్రి, సుధాకర్, హాస్పటల్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గృహాలు వ్యవసాయానికి.. విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగింపు నిలిపివేయాలి




**శ్రీకాకుళం, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ స్మార్ట్ మీటర్ల ప్రక్రియ నిలిపివేయాలి, రాష్ట్రంలో వ్యవసాయ పంపుసెట్లకు, నివాస గృహాలకు విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను తక్షణమే నిలిపి వేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.యుగంధర్ డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు బి.కృష్ణమూర్తి అధ్యక్షతన విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బషీర్ బాగ్ కాల్పులలో విద్యుత్ అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాదేశాలకు లొంగి రాష్ట్రంలోని నివాస గృహాలకు విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు,వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు పెట్టాలని గత వైసిపి ప్రభుత్వం నిర్ణయించింది. అదానీ మరియు షిరిడి సాయి తదితర కంపెనీలకు కాంట్రాక్టులను కట్టబెట్టింది. ఇందులో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకున్నది. తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉండగా ఈ మీటర్లను వ్యతిరేకించింది. హైకోర్టులో పిటీషన్లు వేశారు. నేడు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఒప్పందాలను రద్దు చేయకపోగా స్మార్ట్ మీటర్ల ప్రక్రియను కొనసాగిస్తున్నది. విజయవాడతో సహ పలు ప్రాంతాల్లో అదానీ సంస్థకు చెందిన మీటర్లను తెచ్చి విద్యుత్ కార్యాలయాల్లో భద్రపరుస్తున్నారు. వ్యవసాయ పంపు సెట్లకు,ప్రభుత్వ కార్యాలయాలలోను మీటర్లు బిగిస్తున్నారు. తదుపరి నివాస గృహాలకు మీటర్లు బిగించే ప్రక్రియకు సిద్ధమవుతున్నారు. మొదటి దశలో వ్యవసాయం పంపు సెట్లకు మీటర్ల పేరుతో క్రమంగా ఉచిత విద్యుత్తుకు ఎసరుపెట్టే ప్రమాదం ఉంది. నివాస గృహాలకు మీటర్లతో ప్రీపెయిడ్ పద్ధతి, విద్యుత్ వాడే సమయాన్నిబట్టి అదనపు చార్జీలు, మీటర్ల ఖర్చును వినియోగదారులపై వేయటం తదితర రూపాల్లో భారం పడుతుంది. వేలాదికోట్ల రూపాయల ప్రజాధనం మీటర్ల పేరుతో దుర్వినియోగం చేస్తున్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మాట తప్పి కేంద్ర ప్రభుత్వాదేశాలకు లొంగిపోయింది. గతంలో వ్యతిరేకించిన మీటర్లనే కొనసాగించడం వాగ్దాన భంగమే అవుతుంది. బడా కార్పొరేట్ కంపెనీలకు ప్రయోజనాలు కల్పించే ఉద్దేశంతోనే కేంద్రం ఈ స్మార్ట్ మీటర్లను రుద్దుతోంది. వ్యవసాయ పంపు సెట్లకు,నివాస గృహాలకు స్మార్ట్ మీటర్లను నిలిపివేయాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆదాని, షిర్డీ సాయి తదితర కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను కూడా రద్దు చేయాలని, బిగించిన మీటర్లను తొలగించాలని వామపక్షాలు డిమాండ్ చేశాయి. విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు కె.మోహన రావు, వి.జి.కె.మూర్తి, స.శ్రీనివాస్, పి.తేజ, యం.మూర్తి, కె.సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



**సూర్యాపేట, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** విద్యాశాఖలోని సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయడం తో పాటు విద్యాశాఖలో విలీనం చేయాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున్న ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగ సంఘం నాయకులు మాట్లాడుతూ సమగ్ర శిక్ష విభాగం విద్యాశాఖ పరిధిలో ఉండి 15 ఏళ్ల నుండి చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో 22 వేల మంది జెజివిబిలలో, ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం అందక పోగా, మరణిస్తే అంత్యక్రియలకు కూడా డబ్బులు లేక విరాళాలు సేకరించి దహన సంస్కారాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని గతంలో ప్రతిపక్ష నాయకుని హోదాలో ఉన్న సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి వెంకటరమణ అధికార ప్రతినిధి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు సయ్యద్ కార్యదర్శి రాంబాబు గగులోతు చిన్న తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ లో బిఆర్ఎస్ సంబరాలు



**రామంతాపూర్, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** రామాంతపూర్ డివిజన్ నెహ్రూనగర్ లో కవితకు బెయిల్ మంజూరై హైదరాబాద్ చేరుకున్న సందర్భంగా మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్న ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ న్యాయం గెలిచిందని ఏ ఆధారాలు చూపకుండా అక్రమంగా 166 రోజులు జైల్లో పెట్టారని అన్నారు. రాజకీయ ప్రేరేపిత కేసులో ఆఖరికి న్యాయమే గెలిచిందన్నారు. ఎమ్మెల్సీ కవిత కి సుప్రీం కోర్ట్ నుండి బెయిల్ మంజూరు కావడం బిఆర్ఎస్ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సూరం శంకర్ నరసింహ మనీష్, కృష్ణ బాల్ రెడ్డి ముత్యాల మధు తుడి జాన్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన యువజన సంఘం



**శ్రీకాకుళం, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** కోటబొమ్మాలి మండలం బంజీరుపేట గ్రామానికి చెందిన దేవాది కరువయ్య గత మూడు సంవత్సరాలుగా ఫైల్స్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఇటీవల ఆరోగ్యం క్షీణించి టెక్కలి జిల్లా ఆసుపత్రికి తీసుకువెళ్ళగా శరీరంలో రక్తం పూర్తిగా లేదని అత్యవసరంగా మూడు యూనిట్ల ఏ పోజటివ్ బ్లడ్ ఎక్కించాలని తెలిపారు. ఈ విషయం గ్రామంలో పలువురికి తెలియజేసి రక్తదాతల కోసం తిరిగారు. ఎవరు స్పందించక పోవడంతో చివరికి టెక్కలి అభయం యువజన సేవా సంఘం వారిని కలవడంతో వెంటనే స్పందించిన అభయం సేవా సంఘం వారు జిల్లా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ ద్వారా మూడు యూనిట్ల ఏ పోజటివ్ బ్లడ్ ఇప్పించడం జరిగిందని అభయం యువజన సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభయం యువజన సేవా సంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు, జిల్లా హాస్పిటల్ సిబ్బంది డి శైలజ శ్రీధర్ పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన రహదారి బ్రిడ్జి



**మేడ్చల్, ఆగస్ట్ 28 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ నాల్గవ వార్డు గురుకుల పాఠశాల దగ్గర ఉన్న ప్రధాన రహదారి ని ఆనుకొని ఉన్న బ్రిడ్జి ప్రమాదకరంగా మారింది. బ్రిడ్జి దగ్గర ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు రాత్రి సమయంలో బ్రిడ్జి కింద ఉన్న గుంతలో పడే అవకాశం ఉందని పలువురు వాహనదారులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకుముందు ఆ బ్రిడ్జి దగ్గర సిమెంట్ కడ్డీలు ఉండేవని ఇప్పుడు అవి కూడా లేవని అన్నారు. ఈ రహదారి గుండా నిత్యం వందల సంఖ్యలో వాహనాలు వస్తూ పోతుంటాయి. అనేకమంది పాదాచారులు సైతం ఈ రహదారి గుండా పరిశ్రమలకు వెళ్తారు. కావున ఎలాంటి ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు అక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి రోడ్డుకు రెండు వైపులా ప్రమాదం జరగకుండా బ్రిడ్జికి మరమ్మత్తులు చేసి శాశ్వత పరిష్కారం చేయాలని కోరుతున్నారు.

# ఎల్ఐసి జోనల్ చెస్, క్యారమ్స్ పోటీలు ప్రారంభం

### డివిజనల్ మేనేజర్ జి కే ఆర్ వి రవికుమార్



**కడప, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** ఎంతో చరిత్ర కలిగిన కడపలో ఎల్ఐసి ప్రతిష్టాత్మకమైన జోనల్ చెస్, క్యారమ్స్ నిర్వహించే అవకాశం మరోసారి రావడం తమకు గర్వకారణం అని ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ రవికుమార్ అన్నారు. కడప నగరంలో స్థానిక శ్రీనివాస రెసిడెన్సీలో ఆంధ్ర కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల నుండి 80 మంది పాల్గొన్న జోనల్ చెస్ క్యారమ్స్ టోర్నమెంట్లని జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. స్పోర్ట్స్ ప్రమోషన్ కమిటీ సభ్యులు జే సురేష్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా చెస్ లో చాలా విప్లవాత్మక పరిణామాలు సంభవిస్తున్నాయని, భారతదేశం ఎల్ఐసి క్రీడాకారులు అంతర్జాతీయ యువనిక మీద తమ సత్తా ప్రదర్శిస్తున్నారని అన్నారు. మేనేజర్ పి అండ్ ఐ ఆర్ సత్య శ్రీనివాస్ మాట్లాడుతూ కడప ఎల్ఐసి జోనల్ టోర్నమెంట్లను గతంలో ఘనంగా నిర్వహించిందన్నారు. ఇందులో విజేతలు ఎల్ఐసి జాతీయ పోటీలలో పాల్గొంటారని అన్నారు. క్యారమ్స్ అంతర్జాతీయ క్రీడాకారిణి అపూర్వ, క్రీడాకారులచే క్రమశిక్షణను, క్రీడా స్ఫూర్తిని పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో జోనల్ స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డ్ సభ్యుడు శర్మ, చీఫ్ రెఫరీ జలీల్, చీఫ్ ఆర్బిటర్ ఉదయ్ కుమార్ నాయుడు, సంఘాల ప్రతినిధులు రఘునాథరెడ్డి చంద్రపాల్ సంజయ్ కుమార్ రామాంజనేయులు, రెడ్డి భాస్కర్ అధికారులు లక్ష్మీనారాయణ, రమేష్ బాబు బాబు, స్పోర్ట్స్ కమిటీ సభ్యులు రఘు, అక్బర్ బాషా, వీరయ్య, మోసెస్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించండి

### కార్పొరేటర్ బంధాల గీత



**చిలుకానగర్, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ లోని మరి చెట్టు నుండి శివాలయం వైపు 36 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత అధికారులతో కలిసి పర్యవేక్షించారు. సీసీ రోడ్డు నిర్మాణ సమయాన అధికారుల పర్యవేక్షణ ఉండాలని ,నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అధికారులన్నీ జాగ్రత్తలు తీసుకోవాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించడం జరిగింది.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ చిల్కానగర్ డివిజన్ లో అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేస్తూ డివిజన్ ని అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ డి.ఈ.నిఖిల్ రెడ్డి, ఏ.ఈ.రాజ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, మాస శేఖర్ ఎండి.షఫీ,ఎం.డీ.హనీఫ్, సుందర్,అనసూయశైనాజ్ బేగం శ్యామ్ రాజు అసోసియేషన్ సభ్యులు కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా గణేష్ ఉత్సవ రాటా మహోత్సవం

### వైఎస్ఆర్ కాంగ్రెస్ రాష్ట్ర యువజన అధ్యక్షులు జక్కంపూడి రాజ



**రాజమండ్రి, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** రాజమహేంద్రవరం పుష్కర ఘాట్ వద్ద ప్రతి ఏటా నిర్వహించే వినాయక ఉత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అందుకు అనుగుణంగానే ఏర్పాట్లు చేస్తున్నా మని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. బుధవారం రాజమహేంద్రవరం పుష్కరాల రేవు వద్ద గణపతి నవరాత్రుల మహోత్సవాలు సందర్భంగా రాజమహేంద్రవరం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవ రాట ప్రతిష్ట కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి రాజాతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ గత 13 సంవత్సరాల కాలంగా రాజమహేంద్రవరం పుష్కర ఘాట్ నందు రాజమండ్రి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. సెప్టెంబర్ 7వ తేదీన వినాయక చవితి కావడంతో ఆ రోజు నుండి స్వామివారి నవరాత్రి మహోత్సవాలు ప్రారంభమవుతాయని నవరాత్రి ఉత్సవాలకు ముందుగా ఏర్పాట్లు,ఇతర పనులు చేసేందుకు ఉత్సవ రాట కార్యక్రమానికి నేడు శ్రీకారం చుట్టమన్నారు. ఈ సంవత్సరం కూడా ప్రభుత్వ నిబంధనలను అనుసరించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వామివారికి జరగాల్సిన పూజా కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించే విధంగా, భక్తులందరినీ ఆకర్షించే విధంగా రాజమహేంద్రవరం గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బైర్రాజు ప్రసాద్ రాజు,శ్రీ కన్య రాజు కొమ్ముల సాయి, కరుణామయుడు శ్రీను,బోసు నీడిగట్ల బాబ్జి,కోడి కోట, అడపా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమ్ బజార్ లో రోడ్డు మరమ్మతులు చేపట్టండి



**ఇల్లందు, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ పరిధిలోని అంబజార్ రోడ్డు కింద భాగాన మిషన్ భగీరథ పైపు లైన్ ఉండటం చేత పైపు లీకేజ్ కారణంగా సిసి రోడ్డు కొట్టుక పోయిందని అప్పుడు హడావుడిగా తాత్కాలిక మరమ్మతులు చేశారని నేటికీ సంవత్సరం కావస్తున్నా ఏర్పడ్డ గుంతకు మరమ్మతులు చేపట్టకుండా అలసత్వం వహిస్తున్నారు. అంటూ స్థానిక వ్యాపారస్తులు వాపోతున్నారు. అసలే ఇరుకైన దారులు నెలలు తరబడి జాప్యం చేస్తున్నారని ఆగ్రహిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్లలో యాక్సిడెంట్ లు జరిగే అవకాశం ఉన్నందున ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరారు.

# వేగవంతంగా అభివృద్ధి పనులు

### కౌన్సిలర్ బుడమాల యాదగిరి



**పహాడీషరీఫ్, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** 16వ వార్డులో అభివృద్ధి పనులను వేగవంతంగా చేస్తున్నామని కౌన్సిలర్ బుడమల యాదగిరి అన్నారు. 16వ వార్డులో రూ.16 లక్షల వ్యయంతో అంతర్గత డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బుడుమాల యాదగిరి మాట్లాడుతూ 16వ వార్డులో శ్రీకాంత్ ఇంటి నుంచి పి7 రోడ్డు వరకు గత 35 సంవత్సరాలుగా మురుగు సమస్యతో కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు అన్నారు.త్వరలో మురుగు సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఇటీవల 40 లక్షలతో జల్పల్లి ప్రధాన రహదారిలో డ్రైనేజీ, సిసి రోడ్ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. మరోచోట ఐదు లక్షలతో డ్రైనేజీ పనులు చేపట్టడం జరిగింది అన్నారు. ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు పనులు వేగవంతంగా చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణయ్య గౌడ్,మల్లేశం, మహమ్మద్ సాదిక్, శ్రీకాంత్ శ్రీను, మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**రామంతాపూర్, ఆగస్టు 28(నిఘా న్యూస్):** రామంతాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున యాదవులు పాల్గొని కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకలకు హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పింజర్ల రఘు యాదవ్, సర్వబాబు యాదవ్, సర్వ సత్తయ్య యాదవ్,బాలరాజు యాదవ్, యాదవ, నందకిషోర్ యాదవ్, యాదవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**మలక్ పేట, ఆగస్ట్ 28 (నిఘా న్యూస్):** సరూర్ నగర్ బాలాజీ నగర్ లింగోజిగూడ శ్రీ నవ దుర్గ దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాధాకృష్ణుల వేషధారణతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సంగీత కచేరి భువనేశ్వరి ఆధ్వర్యంలో సంగీత కచేరి భగవత్ గీత శ్లోకాల పోటీలు జరిగాయి. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా పి.శ్రీలత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు వల్లపు శ్రీశైలం యాదవ్ వాసుదేవ రావు, ప్రొఫెసర్ ప్రబాకర్, భీష్మ చారి, రాములు గుప్తా,శివ నారాయణ కాల్వ కుమార్ ఎం.రమాదేవి, కే.మాధవి, ఎం.అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ట



**హబ్సిగూడ, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** ఎన్ జి ఆర్ ఐ వద్దగల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో ఆంజనేయస్వామి పునః ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. శ్రీ వల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిష్ట, శ్రీ కంచి కామకోటి మూలమ్నాయ సర్వకోటి సర్వజ్ఞ పీఠ జగద్గురువుల ఆశీస్సులతో ప్రతిష్ట మహోత్సవాలు జరుగుతున్నాయి. ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో హబ్సిగూడ కార్పొరేటర్ చేతన రామంతపూర్ కార్పొరేటర్ శ్రీవాణి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో భాగ్యలక్ష్మి, అలయ దర్మకర్తలు లక్ష్మీనారాయణ, నాగయ్య, నర్సింహులు,వెంకట్ రెడ్డి,మట్ట అంజయ్య, బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్, దారం వెంకటేష్ గుప్త, మట్ట అరవింద్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిర్వాసితుల సమస్యలు పరిష్కరించండి

- లక్ష ఆరు వేల కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయాలి
- చర్చలు, కాలయాపన తప్ప కార్యరూపం దాల్చడం లేదు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుల మంతెన సీతారాం





**ఎటపాక, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** తెలుగుదేశం కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలపై దృష్టి సారించి లక్ష ఆరు వేల కుటుంబాలకు నిర్వాసితుల చట్టం ప్రకారం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సమగ్రంగా అమలు జరపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుల మంతెన సీతారాం కోరారు. నందిగామలో జరిగిన ఎటపాక-కూనవరం మండలాల ఆగ్జలరీ సభ్యుల క్లాస్ లకు ముఖ్యఅతిథిగా హాజరై క్లాసులు బోధించారు. తొలుత పార్టీ జెండాను పార్టీ సీనియర్ సభ్యులు పొడియం రత్తమ్మ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన క్లాస్ ల సందర్భం గా మంతెన సీతారాం మాట్లాడుతూ గత ప్రభుత్వం, కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కమిటీలు, కాంట్రాక్టర్ ల పేరుతో చర్చలే గాని నిర్వాసితుల దయనీయ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సందర్భం లేదని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తెచ్చి నిర్వాసితులకు చెల్లించాల్సిన కేటాయింపులను తీసుకురావాలని అన్నారు. ఎనిమిది నిర్వాసిత మండలాల్లో ముఖ్యమంత్రి క్షేత్రస్థాయి పర్యటన చేసి నిర్వాసితుల దయనీయ పరిస్థితులను కళ్లారా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఏటా వరదలలో వేలాది నిర్వాసిత కుటుంబాలు పంటలు, ఇల్లు, పశువులు ఇతర ఆస్తులన్నిటిని కోల్పోతున్నారని, కోట్ల విలువ కలిగిన ఆస్తులు వరద పాలు అవుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం వీటికి పరిష్కారం చూపలేకపోతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యుద్ధ ప్రాతిపదికన నిర్వాసితుల సమస్యలను సమగ్రంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వరదల అనంతరం ఇప్పుడిప్పుడే రైతంగం వ్యవసాయ పనులు ప్రారంభించారని వారికి సబ్సిడీకి విత్తనాలు, ఎరువులు అందజేయాలని, వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలన్నారు. వ్యవసాయ కార్మికులకు, గ్రామీణ పేదలకు పనులు లేని కాలంలో రెగ్యులర్ గా ఉపాధి పనులు చూపించాలని అంటే సంవత్సరానికి 200 రోజులు పనులు కల్పించాలని, కనీసం ఉపాధి కూలీలకు రోజు కూలి రూ.600 చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరావు, మండల కార్యదర్శి ఐ వి, ఆకిశెట్టి రాము, ఐ పద్మ, సోందే రామారావు, కాకా అర్జున్, సోయం వీరమ్మ, పులుసు బాలకృష్ణ, జి.హుస్సేన్, బండారు భరణి కుమారి, కందుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చిద్రమవుతున్న చేనేత బతుకులు

### కరుణ చూపని కాంగ్రెస్ ప్రభుత్వం



**సిరిసిల్ల, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** సిరిసిల్లలోని ఒక సాధారణ మధ్యతరగతి ఆ స్వామి కుటుంబంలో జన్మించి పవర్ లూమ్స్ మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నాం. కానీ గత తొమ్మిది నెలలుగా మా కుటుంబం పాడైపోయింది. మా తండ్రికి పని లేక మా ఇంట్లోనూ వెలుగులు కనిపించడం లేదు పని లేకపోవడం వల్ల మా తండ్రి తీవ్ర మానసిక ఆందోళనలో ఉన్నామని ఊ కూతురు ఆందోళన వ్యక్తపరిచింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పులు ఇచ్చిన వ్యక్తులు మా ఇంటికి వచ్చి మా తండ్రి మీద ఒత్తిడి పెంచుతూ కరుణ లేకుండానే అవమానిస్తున్నే ఉన్నారు.నిత్యవసర వస్తువులకోసం కూడా డబ్బులు లేక మా కుటుంబం ఆకలి బాధలో నడుస్తోంది. నేను ఇంజనీరింగ్ విద్యార్థిని మా తల్లిదండ్రులు నా చదువు కోసం అన్ని త్యాగాలు చేశారు. కానీ ఇప్పుడు ఫీజులు చెల్లించడానికి మా వద్ద డబ్బు లేక పోవడం వలన నా చదువు ఆగిపోవచ్చు. ఈ ఆలోచన మా తల్లిదండ్రుల్ని మరింత బాధ పెడుతోంది. ఇంతకాలం మా తండ్రి ఎప్పుడు మాకు అవసరమైనది అందించేవారు. ఈ కష్టం నాది మాత్రమే కాదు సిరిసిల్లలోని అనేక కుటుంబాలు ఈ బారం భరిస్తున్నాయి. గ్రామం మొత్తం నిరాశతో నిండిపోయింది. ఇలాంటి సమయంలో ఎమ్మెల్యే కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వం, ఈ సమస్యపై వెంటనే స్పందించి పరిష్కారం చూపించాలని విజ్ఞప్తి చేశారు. చర్యలు తీసుకోకపోతే అనేక కుటుంబాలు ఈ దుస్థితి నుండి బయటపడలేని పరిస్థితిలోకి వెళ్లిపోతాయి. ప్రభుత్వాలు స్పందించి మా బాధలను అర్థం చేసుకొని చేనేతలకు చేయూతనిచ్చి వారి బతుకులలో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని కోరారు.



ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని రైల్వే పనుల్లో భాగంగా మెయిన్ పిల్లర్ కీ పుట్టింగ్ పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి ఘట్కేసర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ ముల్లి పావని యాదవ్. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రైల్వే వంతెన పనులు త్వరలోనే పూర్తి చేయిస్తామని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాజీ సర్పంచ్ లు మాజీ వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

*-ఘట్కేసర్, ఆగస్టు 28 (నిఘా న్యూస్):*

# పిడుగు పడి మహిళా రైతు మృతి



**శ్రీకాకుళం, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** పొలంలో పని చేస్తున్న మహిళ కౌలు రైతు పిడుగు పడి మృతి చెందింది.పూర్తి వివరాలు యిలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ముచ్చింద్ర గ్రామానికి చెందిన సాడి.జానకమ్మ (48) బుధవారం పిడుగుపడి మృతి చెందింది. కౌలు రైతుగా వున్న జానకమ్మ పొలంలో పనులు చేస్తువుండగా వర్షంతో కూడిన పిడుగు పడడంతో అక్కడికక్కడే కుప్ప కూలిపోయింది. స్థానికులు స్పందించి ఇచ్ఛాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన ప్రయోజనం లేకపోయింది. జానకమ్మకు భర్త సోమయ్య, ఇద్దరు పిల్లలు వున్నారు. దీంతో గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి.

# పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



### నల్లకుంట కార్పొరేటర్ అమృత

**నల్లకుంట, ఆగస్ట్ 28 (నిఘా న్యూస్):** పోస్టల్ డిపార్ట్ మెంట్ సేవలను, కొత్త పథకాలు సద్వినియోగం చేసుకోవాలని నల్లకుంట కార్పొరేటర్ అమృత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. న్యూ నల్లకుంట పోస్ట్ ఆఫీస్ ఆధ్వర్యంలో ధకా కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం గోల్నాక వెజిటేబుల్ మార్కెట్ లో మెగా మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అమృత, సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టల్ డిపార్ట్మెంట్ హైమావతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా ఆధార్ మేళాను నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా పోస్టల్ డిపార్ట్మెంట్ కు చెందిన వివిధ పథకాలు, పేమెంట్ బ్యాంకు, ఇండియన్ పోస్ట్ అకౌంట్లపై ప్రజల అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పోస్టల్ డిపార్ట్మెంట్ సేవలను కొత్త పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట పోస్ట్ ఆఫీస్ పోస్ట్ మాస్టర్ జె.రాజేశ్వరరావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్టల్ నరసింహారావు, బిజెపి నాయకులు అనురాధ గుప్తా, కేజే బాబు, లక్ష్మణ్ పోస్టల్ సిబ్బంది అనూష, రాజు యాదవ్, గంగరాజు, కృష్ణ చారి, మనీషా, శివకుమార్, నగేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# యధేచ్చగా అక్రమ విద్యుత్ వినియోగం

### 'సెస్' దృష్టికి రావడంతో కనెక్షన్ కట్



**వేములవాడ, ఆగస్ట్ 28 (నిఘా న్యూస్):** వేములవాడ పట్టణంలోని కోనాయిపల్లి వెళ్లే రహదారి వద్ద ఉన్న భీమేశ్వర గార్డెన్ కు సమీపంలో నిర్మిస్తున్న ఇంటి నిర్మాణంకు యదేచ్ఛగా సరఫరా చేస్తున్న విద్యుత్ కనెక్షన్ ను సెస్ సిబ్బంది తొలగింప జేశారు. ఈ ఇంటి నిర్మాణం ప్రారంభమైనప్పటి నుండి గత కొద్ది రోజులుగా అక్రమంగా పోల్ వైర్లకు కనెక్షన్ ఇచ్చి విద్యుత్ వినియోగానికి పాల్పడుతున్నారు. ఇట్టి విషయం సెస్ దృష్టికి రావడంతో వెంటనే అక్రమంగా విద్యుత్ వినియోగంకు పాల్పడుతున్న ఇంటి నిర్మాణం వద్దకు వెళ్లి కనెక్షన్ వైర్లను కట్ చేశారు. ఇదిలాఉంటే ప్రముఖుల ప్రోద్బలంతోనే ఇంటి నిర్మాణంకు అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. అక్రమంగా విద్యుత్ వినియోగిస్తే చర్యలు : సెస్ ఏఈ ఎవరైనా గృహ నిర్మాణ అవసరాలకు అక్రమంగా విద్యుత్ ను వినియోగిస్తే చర్యలు తప్పవని సెస్ ఏఈ హెచ్చరించారు. విద్యుత్ అవసరం కోసం సంబంధిత గృహ నిర్మాణ అనుమతి పత్రాలతో మీటర్ కోసం సెస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే గత కొద్ది రోజులుగా అక్రమంగా ఇంటి నిర్మాణంకు ఎన్ని యూనిట్ల విద్యుత్ వినియోగించారో, ఆ యూనిట్లపై అదనంగా మూడు రేట్లు పెనాల్టీ వేస్తామని తెలిపారు.

# డెంగ్యూ నివారణకు ప్రత్యేక చర్యలు

### హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటి




**హైదరాబాద్, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటి వెల్లడించారు. హైదరాబాద్ నగరంలోని కింగ్ కోటి క్లస్టర్ పరిధిలోని బొగ్గులకుంట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ సాయి బాబా యాదవ్, డాక్టర్ అనూష ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో పాటు వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగ జిల్లా వైద్య ఆరోగ్య అధికా డాక్టర్ వెంకటి హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ. డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా సమన్వయంతో ఉండి తదితర చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు వసతి గృహాలలో ఫ్రైడే డ్రైడే పాటించే విధంగా చూడాలన్నారు. వసతి గృహాలలోని గదులు, వంట గదులు పరిశుభ్రంగా ఉండే విధంగా వసతి గృహాల వసతి గృహ సంక్షేమ అధికారులకు, వసతి గృహాల నిర్వాహకులకు సూచించి, పరిశుభ్రత అమలు అయ్యే విధంగా కృషి చేయాలన్నారు. పరిశుభ్రత అవశ్యకతను వివరించాలన్నారు. అదేవిధంగా ఇంటింటికి సందర్శించి జ్వర లక్షణాలు ఉన్న వారి రక్త నమూనాలను సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించాలన్నారు. వైద్య సిబ్బందికి, జిహెచ్ఎంసి సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. దోమల నివారణను అరికట్టేందుకే ఈ ప్రత్యేక కార్యచరణ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి తహసీల్దార్ ప్రేమ్ కుమార్, గోషామహల్ కాంన్సెన్ సీ అసిస్టెంట్ ఎంటామాలజిస్ట్ తిరుపతి రాజు, వైద్య సిబ్బంది, జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

### పోచారం స్టేషన్ ను తనిఖీ చేసిన సీపీ సుదీర్ బాబు



**పోచారం, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** రాచకొండ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి రాచకొండకమిషనర్ సుధీర్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను, స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

# వైజాగ్ విక్రేత అరెస్టు.. సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి



**వేములవాడ, ఆగస్ట్ 28 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని రూరల్ సర్కిల్ కార్యాలయంలో సి.ఐ మొగిలి మాట్లాడుతూ వేములవాడ మండలం జయవరం గ్రామానికి చెందిన డప్పుల వంశీ (23) ఇంటర్మీడియట్ చదివే సమయంలో గంజాయికి అలవాటు పడి హైదరాబాద్ లో సినిమాటోగ్రఫీ కోర్సు చేసేవాడని పేర్కొన్నారు.అదే సమయంలో జల్సాలను అలవాటు చేసుకొని అక్కడి నుండి వేములవాడకు వచ్చి అక్కడ ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ అతనికి తెలిసిన వ్యక్తుల దగ్గర గంజాయిని కొని అందులో కొంత తాను తాగి మిగిలిన దానిని ఎక్కువ ధరలకు అమ్ముతూ డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో ఉన్నాడని తెలిపారు.ముస్తాబాద్ లో గంజాయికి అలవాటు పడిన వారికి అమ్మాలని ముస్తాబాద్ కు వస్తున్నాడనే నమ్మదగిన సమాచారం మేరకు స్థానిక ఎస్ ఐ గణేష్,సిబ్బందితో వెళ్లగా ముస్తాబాద్ శివారులో ఏఎంఆర్ ఫంక్షన్ హాల్ వద్ద అనుమానంగా కనిపించగా అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయడం జరిగిందని అతని వద్ద 100 గ్రాముల గంజాయి,ఒక యాక్టివా స్కూటీ, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి నేరస్తుడిని రిమాండ్ కు తరలించడం జరిగిందని సిఐ తెలిపారు.

# పలమనేరు డిఎస్పీగా డేగల ప్రభాకర్ బాధ్యతలు స్వీకరణ



**పలమనేరు, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సాధారణ డిఎస్పీల బదిలీలో భాగంగా రాజమండ్రి ఎస్.బి లో డి.ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న డిఎస్పి డేగల ప్రభాకర్ పలమనేరు డిఎస్పీగా బదిలీపై వచ్చి బుధవారం డి.ఎస్పీ కార్యాలయం నందు బాధ్యతలు స్వీకరించారు.

## మెన్స్ వెర్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**ధర్మపురి, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఆర్ ఫ్యాషన్ మెన్స్ వెర్ షాప్ ను బుధవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వారిసతీమణి శ్రీకాంతా కుమారి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై కలెక్టర్ సమీక్ష

### పలు ఆసుపత్రుల తనిఖీ





**నారాయణపేట, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులు మెడికల్ డైరెక్టర్స్ డాక్టర్లకు సీజనల్ వ్యాధులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో ముఖ్యంగా దోమకాటు జంతువుల మార్పు వల్ల వచ్చే మలేరియా డెంగ్యూ చికెన్ గునియా ఫ్లూ జ్వరం ఏపాటైటిస్ వంటి వ్యాధులు గూర్చి అవగాహన కల్పించాలన్నారు. జ్వర పీడితులు ఆసుపత్రికి వచ్చినప్పుడు ఆ వ్యక్తికి సంబంధించిన రక్త నమూనాలు పూర్తి సమాచారాన్ని జిల్లా వైద్యశాఖ అధికారులకు లేదా ప్రోగ్రాం అధికారికి అందించాలని ఆదేశించారు. అలాగే జ్వర పీడితుల వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు.

## లేఔట్లలో నిర్మాణ పనులు జరగాలి



**విశాఖపట్నం, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** వచ్చే సోమవారం నుంచి జిల్లాలోని అన్ని లేఔట్లలో నిర్మాణ పనులు జరగాలని కలెక్టర్ నరేంద్ర ప్రసాద్ సంబంధిత గుత్తేదారులు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో గృహ నిర్మాణాలు ప్రగతిపై గుత్తేదారులు డిఈఈ,ఈఈలు,సహాయ ఇంజనీర్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు ముందుగా సాధించిన ప్రగతిని అడిగి తెలుసుకున్నారు.

## పాఠశాలను సందర్శించిన కలెక్టర్



**పాడేరు, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** పాడేరు మండలంలోని అల్లివరం గ్రామ ఎమ్ పీ పాఠశాల ను బుధవారం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సందర్శించారు. విద్యార్థులు ఎలా చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. పిల్లలు తింటున్న భోజనాలు రుచిగా ఉన్నాయా లేదా అని పరిశీలించి విద్యార్థులతోనే కలిసి భోజనం చేశారు. అలాగే భోజనాలు క్వాలిటీగా ఉన్నాయన్నారు. ఎంపీడీవో నవీన్ ఎంఈఓ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ గడ్డ సిద్ధి గణపతి హుండీ లెక్కింపు

### హుండీ ఆదాయం రూ.26,26,142

### అన్నదానం హుండీ ఆదాయం రూ.1,83,476



**పటాన్ చెరు/రుద్రారం, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలోని గణేష్ గడ్డ నందు స్వయంభుగా వెలిసిన శ్రీ సిద్ధి గణపతి ఆలయంలో బుధవారం హుండీ లెక్కింపును నిర్వహించారు. శ్రీ సిద్ధి గణపతి ఆలయానికి సంబంధించిన 103 రోజుల హుండీ ఆదాయం రూ. 26,26,142 (ఇరవై ఆరు లక్షల ఇరవై ఆరు వేల ఒక్క వంద నలబై రెండు రూపాయలు) అలాగే అన్నదానం హుండీ ఆదాయం రూ. 183,477 (లక్ష ఎనబై మూడు వేల నాలుగు వందల డెబ్బై ఏడు రూపాయలు) వచ్చిందని ఆలయ ఈఓ ఎన్.లావణ్య తెలిపారు. హుండీ లెక్కింపును దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు సమక్షంలో కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుండీలో వచ్చిన ఆదాయాన్ని దేవాలయం అభివృద్ధికి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఈశ్వర్, అర్చకులు సంతోష్ శర్మ, సతీష్ శర్మ, అజయ్ శర్మ, అయ్యప్ప పంతులు, జగదీశ్ స్వామి, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం తీర్పులు తప్పు పట్టడం ఆందోళనకరం



### కవిత బెయిల్ మంజూరుతో హర్షం వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు

**ముస్తాబాద్, ఆగస్ట్ 28 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం స్వతంత్ర దర్యాప్తు సంస్థలైన ఈడి, సిబీఐలను తమ గుప్పెట్లో పెట్టుకొని గత మార్చిలో అక్రమంగా మద్యం కేసులో కల్వకుంట్ల కవితక్కను అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. 166 రోజులు జైలులో వేధించినా తమ ధైర్యాన్ని చెదిరిపోని ధైర్యశాలి, తెలంగాణ పులిబిడ్డ కవితక్క అని వారికి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల ఆనందంగా ఉందన్నారు. కేసీఆర్ ను ,బీఆర్ఎస్ పార్టీని ఇబ్బంది పెట్టాలనే లక్ష్యంతో బీజేపీ కుట్ర చేసినప్పటికీ ఎన్ని రోజులైనా ధర్మం,న్యాయం గెలుస్తుందని సుప్రీంకోర్టు ఈడి సీబీఐలకు చివాట్లు పెట్టిన విధానం చూస్తే ప్రజలందరికీ అర్థమవుతుందన్నారు. అలాగే న్యాయ వ్యవస్థపై అవగాహన లేని బీజేపీ,కాంగ్రెస్ నాయకులు అత్యున్నతమైన సుప్రీంకోర్టు నిర్ణయాన్ని తప్పుపట్టి మాట్లాడడం వారి విజ్ఞతకే నిదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, చిప్పలపల్లి మాజీ సర్పంచ్ తాడెపు ఎల్లం, సీనియర్ నాయకులు తాళ్ళ రాజు, గుండవేని సతీష్ సుంచు గణేష్,తదితరులు రాజేశం పాల్గొన్నారు.

# వికాసతరంగిణి వ్యాస రచన పోటీలు




### సత్తా చాటిన ఆవునూరు విద్యార్థులు

**ముస్తాబాద్, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** వికాస తరంగిణి వారి ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ఇంగ్లీష్ విభాగంలో బుష్రా, తెలుగు విభాగంలో పాక హారిక మొదటి స్థానంలో నిలిచి ఆరు వేల రూపాయల ప్రైజ్ మనీ గెలుపొందారు. సెప్టెంబర్ రెండవ తేదీన హైదరాబాద్ లోని ముచ్చింతల్ లో రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేందుకు ఎంపికయ్యారు. అలాగే వారధి ఫౌండేషన్ జిల్లా స్థాయిలో వ్యాసరచన, డిబేట్ పోటీలను నిర్వహించారు. వ్యాసరచన పోటీలలో బుష్రా, దేవిక, నిఖిల్ సాయి జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. డిబేట్ పోటీలలో ఆశ్విత,సాహితి, స్నేహిత జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. వీరందరూ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. పోటీలో సత్తా చాటిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దికుంట లక్ష్మణ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మంజుల, ఉపాధ్యాయ బృందం శారద, పర్శరాములు,లక్ష్మీనారాయణ, గణేష్, విశ్వనాథ్, సువర్ణ, కవిత, పద్మలత, మనోహర్. కవిత, ప్రభాకర్,దీప్తి, శ్రీలత, అనిల్ గౌడ్, అనురాధ, తదితరులు అభినందించారు.

# విద్యుత్ అమర వీరుల త్యాగాలు వృధా కావు

### సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు



**పాలకుర్తి, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకు వస్తున విద్యుత్ ప్రైవేటీకరణ చట్టానికి వ్యతిరేకంగా విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహిస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు అన్నారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో తెలంగాణ ఎలక్ట్రాసిటీ ఎంప్లాయిస్ యూనియన్. (సిఐటియు) నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న అధ్యక్షత వహించగా రాజు పాల్గొని మాట్లాడుతూ ప్రజా అవసరాల కోసం విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణం కోసం. తమ సొంత భూములను సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ఇస్తే బాధిత రైతుల కుటుంబాల ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఏళ్లకు ఏళ్లు గడిచిన బాధిత కుటుంబంలో ఉద్యోగం ఇవ్వలేదన్నారు. నూతనంగా ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాల ఇంట్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. ఆనాడు కమ్యూనిస్టుల నాయకత్వంలో ఉద్యమాలు చేయబట్టే ఆస్తులు కాపాడడం. ధరలు పెరగకుండా ప్రైవేటు సంస్థలకు అమ్మకుండా ఆనాటి విద్యుత్ పోరాట స్ఫూర్తితో తిరిగి ఉద్యమాన్ని నిర్మించవలసిన అవసరం నేడు ఉందన్నారు. విద్యుత్ ప్రైవేటీకరణ ఆగిపోయింది అంటే నేటికీ ఉచిత విద్యుత్తు అమరవీరుల పోరాట ఫలితమేనని అన్నారు. ప్రజల పెట్టుబడి కార్మికుల శ్రమతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థలను కారు చౌకగా కొనుగోలు చేయడానికి కీలకమైన రంగాన్ని అంబానీలకు అప్పగించడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని. అత్యంత కీలకమైన విద్యుత్తు రంగం దేశమంతటా ప్రైవేటు వ్యక్తుల సొంత ఆస్తిగా మారిపోతే మొత్తం దేశ ప్రజల భవిష్యత్తు అందాకారంగా మారిపోతుందన్నారు. విద్యుత్తు అమరవీరుల స్ఫూర్తితో ప్రజలు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జి.అమృతా రెడ్డి, బి రామ్మూర్తి, పి.వెంకటరమణ, ఏం.యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# మత్తుకు బానిసై.. జీవితాలను నాశనం చేసుకోవద్దు



### శ్రీనిధి ఇంజనీరింగ్ విద్యార్థులకు సిపి కౌన్సిలింగ్

**ఘట్కేసర్, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** కళాశాలలను ర్యాగింగ్ రహితంగా మార్చడానికి విద్యార్థులు కృషి చేయాలని రాచకొండ కమిషనర్ సుదీర్ బాబు అన్నారు. పోచారంలోని శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల 2024-25 నూతన బ్యాచ్ ఓరియెంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర పోషిస్తుందని, తమ భవిష్యత్తు నిర్మాణం కోసం కళాశాలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కళాశాలలు విద్యార్థుల మధ్య సుహృద్భావ వాతావరణం ఉండేలా చూసుకోవాలని సూచించారు. విధ్యార్థులు ర్యాగింగ్ వంటి హీనమైన చర్యలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, విద్యార్థుల దృష్టి తమ కెరీర్ మీద మాత్రమే ఉండాలని సూచించారు. విద్యార్థులకు ర్యాగింగ్, డ్రగ్స్ వాడకం, ఈవ్ టీజింగ్, ధూమపానం వంటి దురలవాట్ల మీద పోరాటం చేసేలా ఆయన ప్రేరణ కల్పించారు. రాచకొండ పోలీసులు, అన్ని విద్యాసంస్థల ఆధ్వర్యంలో చేపడుతున్న ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాల ప్రాముఖ్యతను సీపీ వివరించారు. ర్యాగింగ్ కార్యకలాపాలకు పాల్పడడం విద్యార్థుల భవిష్యత్తును పాడుచేసే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు తమ జూనియర్లను స్నేహితులుగా భావించి వారికి అండగా ఉండాలని, వారికి సహకరించాలని సీపీ విద్యార్థులకు సూచించారు. నిషేధిత డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సీపీ సూచించారు. డ్రగ్స్ వాడడం అనేది వారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని అనేక విధాలుగా పాడుచేస్తుందని ప్రతి ఒక్కరికి గుర్తు చేశారు. మత్తు పదార్థాల రవాణా మీద ఎన్నో దాడులు చేస్తున్నామని, ఎంతో మందిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని సీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి మల్కాజిగిరి, చక్రపాణి, పోచారం ఐటీసీ పి.ఎస్ ఇన్స్పెక్టర్ రాజు, కాలేజీ ప్రిన్సిపాల్ శివా రెడ్డి, సిఇఒ, హెచ్ఓడిలు, మూడు వేల మంది విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## మున్సిపల్ నిధులు కొల్లగొట్టిన వైస్ చైర్మన్

### నాలుగు సంవత్సరాలుగా కమ్యూనిటీ భవనం అద్దె స్వాహా



**సిరిసిల్ల, ఆగస్ట్ 28 (నిఘా న్యూస్):** శివనగర్ కమ్యూనిటీ హాల్ 2019 సంవత్సరంలో పూర్తయినది. 30-01-2020 నుండి ఈరోజు వరకు స్థానిక కౌన్సిలర్ ఆధీనంలో ఉంచుకొని కమిటీ హాల్ ఫంక్షన్ల ద్వారా వస్తున్న కిరాయిలను మున్సిపాలిటీ ఖాతాకు జమ చేయకుండా మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతూ సొంతంగా వాడుకుంటున్న 30 వార్డ్ కౌన్సిలర్ మంచే శ్రీనివాస్, ఈ హాల్లో గత నాలుగు సంవత్సరాల నుండి ఉదయం పూట మొదటి అంతస్తులో యోగా క్లాసులకు కిరాయికి ఇవ్వడం జరిగింది. ఈ కిరాయి కూడా కౌన్సిలర్ వద్దనే ఉంటుంది. యోగా క్లాసులో హాలు నాలుగు సంవత్సరాల కిరాయి, ప్రతి ఫంక్షన్ కు రెండు వేల చొప్పున 30వ వార్డ్ కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్ నుండి డబ్బు రికవరీ చేయాలని, ఇప్పటి నుండి ఈ కమ్యూనిటీ హాల్ నిర్వహణ పూర్తి మున్సిపల్ అధికారుల వద్దనే ఉంచాలని కోరుతూ 30 వ వార్డ్ కౌన్సిలర్, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిరిసిల్ల పట్టణ బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.

## మృతుని కుటుంబానికి నగదు సాయం



**వలిగొండ, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో అరూరు గ్రామంలో బుధవారం లోతుకుంట స్వామి కుమారుడు మణి చరణ్ అనారోగ్య కారణాల వల్ల మరణించాడు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, జనరల్ సెక్రటరీ కోడితల కరుణాకర్, దమెర అంజయ్య, జకిడి నర్సిరెడ్డి, కొప్పుల బాల రాజు, బుర్ర శ్రీశైలం, మహేష్, కె మధు సిహెచ్ సీను,కాదరి నరేష్, వేముల ఎట్టయ్య, ఎర్ర సాయి,మాటురి మెగులయ ,రెబస్ నరేష్, బ్రహ్మయ్య చారి, కోపుల దాసు, నల సత్తయ్య జినుకల బాల నరసింహ, వేముల నరసింహ, ఎర్ర శ్రీను బాసాని శీనివాస్, ముత్యాలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**అంబర్ పేట, ఆగస్ట్ 28 (నిఘా న్యూస్):** అంబర్ పేట ప్రేమ్ నగర్ శ్రీ ఆంజనేయస్వామి, శివాలయం దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పురోహితులు ఆచార్య ఆత్రేయ, సంతోష్ శర్మలా ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ప్రతినిధులు మల్లేశం గుప్తా, దాన్ రెడ్డి బాల్ రెడ్డి, తిరుపతి గుప్తా, జిల్లా రవీందర్, నక్క రమేష్, కిషన్ గుప్తా, గంగారామ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం ధర్నాలో...

### మంత్రి తుమ్మల అసహనం వ్యక్తం చేయలేదు

### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం

**ఖమ్మం, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** రుణమాఫీ సత్వరం అమలు చేయాలని ఎటువంటి నిబంధనలు విధించరాదని రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన సందర్భంగా కొన్ని పత్రికలు, యూట్యూబ్ ఛానెల్స్ అసత్య ప్రచారం చేయడాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తీవ్రంగా ఖండించింది. రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన ప్రదర్శన కలెక్టరేట్ ఎదుటకు చేరుకుంటున్న సమయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అదే -సమయంలో అక్కడకు రావడం జరిగిందని రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు తెలిపారు. పెద్ద సంఖ్యలో హాజరైన రైతులను చూసి సానుకూలతతో కారు దిగి రుణమాఫీ అమలుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి మంత్రి సవివరంగా రైతులకు వివరించారని వారు తెలిపారు. ఏ సందర్భంలోను అసహనం వ్యక్తం చేయడం జరగలేదని మీడియాలో ఒకట్రెండు యూట్యూబ్ ఛానెల్స్ లో వచ్చినట్లుగా రైతులపై చెయ్యి ఎత్తడం జరగలేదని తాము రైతు సంఘం బాధ్యులుగా రైతుల పక్షాన ఉన్నామని వారు తెలిపారు. తప్పుడు వార్తలు ప్రజా ఉద్యమాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని జరగని దానిని జరిగినట్లుగా ప్రచురించడం సరి కాదని రమేష్, గోవిందరావు లు తెలిపారు. మేము -మంత్రిని ఘొరావ్ చేయలేదని వారు స్పష్టం చేశారు. మంత్రి తుమ్మల రుణమాఫీ పై ఇచ్చిన వివరణకు రైతుల్లో సంతృప్తి వ్యక్తమైందని వారు తెలిపారు.ం

## రోడ్డు పనులకు మేయర్ భూమి పూజ



**బాలాపూర్, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 20వ డివిజన్ లో రోడ్డు నెంబర్ 2 లో సి.సి. రోడ్డు పనులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఈ సాయిరాం, 20వ డివిజన్ అధ్యక్షుడు నయనాచారి, గంగుల ప్రభాకర్ రెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ ప్రసాద్, పెద్ద బావి బాబు, యూత్ లీడర్ విజేందర్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేసిన కలెక్టర్

- తాగు నీటి లీకేజీలను అరికట్టాలి
- గ్రామాలలో డార్క్ ఏరియా ఉండకుండా స్ట్రీట్ లైట్ల ఏర్పాటు

**ధర్మపురి, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మాత్రమే సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి సెంటర్, వైరల్ జ్వరాలకు గురైన బాధితుల ఇండ్లు, కటికనపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,రైతు వేదిక,మల్లాపూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల,ధర్మారం తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో మండలంలో చేపట్టాల్సిన పారిశుధ్య చర్యలు, త్రాగునీటి సరఫరా, ప్రజారోగ్యం, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు, రేషన్ సరఫరా, ఇందిరా మహిళా శక్తి మొదలగు పలు అంశాల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని,ప్రతి ఇంటి నుంచి రోజు చెత్త సేకరించి, దానిని సెగ్రిగేట్ చేయాలని అన్నారు.గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా సజావుగా ఉండేలా పర్యవేక్షించాలని,ఎక్కడైనా వచ్చే నీటి లీకేజీలు వంటి సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వైరల్ జ్వరాలు, డెంగ్యూ జ్వరాల వ్యాప్తి అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నీరు నిల్వ ఉండటం వల్ల వచ్చే ప్రమాదాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.గ్రామాలలో అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు మొదలగు సిబ్బంది ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. రెగ్యులర్ గా ఫాగ్గింగ్ నిర్వహించాలని,మురికి కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు.గ్రామంలో వన మహోత్సవం కింద నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ



కేంద్రాలలో ఫ్యాన్,కుర్చీ విద్యుత్ సరఫరా లైట్లు మొదలగు మౌలిక వసతుల కల్పన చేయాలని కలెక్టర్ సూచించారు. ధర్మారం మండలం పరిధిలో ఉన్న గ్రామాలలో పెండింగ్ ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు సెప్టెంబర్ 30 నాటికి పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో ఉండే విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అవసరమైన చోట నూతన విద్యుత్ లైన్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఎక్కడ డార్క్ ఏరియా ఉండకుండా స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, మహిళా స్వశక్తి సంఘాలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద అందించే రుణాలను సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశలత,మండల ప్రత్యేక అధికారి, పంచాయతీరాజ్ శాఖ డీఈ,మిషన్ భగీరథ డీఈ రోహిత్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తహసిల్దార్ రజిత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు జవాబుదారులుగా ఉండాలి


### మల్కాజ్గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బుధవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నెరెడ్ మేట్ డివిజన్ పరిధి మని ఎనక్లేవ్, ఓంశ్రీ అపార్ట్మెంట్స్ ఏరియా రోడ్ల దుస్థితి, శానిటేషన్, ఎలక్ట్రికల్, తదితర ప్రజల సమస్యల పై అధికారులతో చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు ప్రజలకు జవాబు దారులుగా వ్యవహరించాలని, సమయాన్ని నిర్దేశించుకొని సమస్యను పరిష్కరించాలని సూచనలు చేశారు. ప్రతి నెల అధికారిక సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రాజు, డీఈ మహేష్, ఏడిఈ ముత్తయ్య, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ వెంకటేష్, హార్టికల్చర్ డీఈ మహేష్, టౌన్ ప్లానింగ్ తుల్జా సింగ్, ఏఈ సృజన, కాలనీ సంఘాల సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు ఉపేందర్ రెడ్డి, జీకే హనుమంతరావు, రాము యాదవ్, మధు సుధన్ రెడ్డి, సాయి గౌడ్ తదితరులున్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన తంబూరు

### ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో దయాకర్ రెడ్డి పర్యటన





**ఖమ్మం, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీహర్ష ఫైనాన్స్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అదేవిధంగా మమతా రోడ్ లోని కాకతీయ పాఠశాలలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి లో జరిగిన ఆధారపు రమేష్ కుమారుని వివాహానికి, గోళ్ళపాడు గ్రామంలో జరిగిన గార్ల లక్ష్మయ్య కుమారుని వివాహానికి హాజరయ్యారు. కూసుమంచి మండలంలో జరిగిన కాంపాటి కోటయ్య కుమారుని వివాహ నిశ్చితార్థానికి, పోలంపల్లి ఉప్పలయ్య కుమారుని వివాహానికి హాజరయ్యారు. చేగొమ్మలో కొండపర్తి సురేష్ పెదనాన్న దశదిన కర్మలో పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో త్యాగాలు చేసిన ఉద్యమకారుల ను గుర్తించాలని ఉద్య మకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. సెప్టెంబర్ ఒకటి ఆదివారం భువనగిరి లో తెలంగాణ ఉద్యమ కారుల పోరం ఆధ్వర్యంలో జరుగు చైతన్య యాత్రను జయప్రదం చేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చైతన్య యాత్రకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా వస్తున్నందున ప్రతి ఉద్యమకారుడు తమవంతు బాధ్యతగా పాల్గొనాలని ఆయన అన్నారు. ప్రభుత్వం ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చి మరో చరిత్ర తిరగ రాయాలని ఆయన అన్నారు.

*-వలిగొండ, ఆగస్టు 28 (నిఘా న్యూస్):*

## వినాయక ఉత్సవాలను విజయవంతం చేద్దాం

### ఈస్ట్ జోన్ డీసీపీ డాక్టర్.బి.బాలస్వామి

**అంబర్ పేట, ఆగస్ట్ 28 (నిఘా న్యూస్):** అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి వినాయక నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఈస్ట్ జోన్ డీసీపీ డాక్టర్ బి.బాలస్వామి అన్నారు. ఈస్ట్ జోన్ లో ని పోలీస్ స్టేషన్ల పరిధిలో విధులు నిర్వహిస్తున్నవివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు సిబ్బందితో అంబర్ పేట మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్ లో బుధవారం సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్, డీసీ మారుతీ దివాకర్,ట్రాఫిక్ డీసీపీ అశోక్ కుమార్, సికింద్రాబాద్ డీసీ సుభాష్, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్, పారిశుద్ధ్యం, ఎలక్ట్రిసిటీ, వాటర్ వర్క్, ట్రాన్స్ కో ,ట్రాఫిక్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాల్లో ఒక్కో డిపార్ట్మెంట్ వ్యక్తిగతంగా కాకుండా అందరం కలిసి సమన్వయంతో పనిచేస్తే నవరాత్రి ఉత్సవాలు విజయవంతమవుతాయన్నారు. అనంతరం డిసిపి అధికారులతో కలిసి అంబర్ పేటలో జరుగుతున్న ఫ్లై ఓవర్ నిర్మాణం పనులను పరిశీలించారు.




గణేష్ నిమజ్జనం వరకు కింద రోడ్డును సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు డిసిపి సూచించారు. ఈ సమావేశంలో కాచిగూడ ఎసిపి రఘు అంబర్ పేట ఇన్స్పెక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు పత్తిపాక విద్యార్థులు



**వరంగల్, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** ఆగష్టు 31, సెప్టెంబర్ 1వ తేదీలలో సరూర్నగర్, హైదరాబాద్ లో జరగనున్న తెలంగాణ రాష్ట్రస్థాయి యోగా పోటీలకు శాయంపేట మండలం, పత్తిపాక ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బి.మాధవి, ఉపాధ్యాయులు బొలిశెట్టి. కమలాకర్ తెలిపారు. వరంగల్, హనుమకొండ జిల్లా స్థాయిల విద్యార్థుల ఎంపిక పోటీలు ఈ నెల 25, 26 తేదీలలో రంగశాయిపేట బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పత్తిపాక ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్ 18 విభాగంలో గాదె సాయి పణయ్ (బంగారు పతకం), గడ్డి నవదీప్ (కాంస్యం), అండర్ 16 విభాగంలో గజ్జి వరుణ్ (బంగారు పథకం), గజ్జి రాజేష్, సాల్మాన్ (రజతం), అండర్ 10 విభాగంలో ప్రాథమిక పాఠశాలకు చెందిన దైనంపల్ల మనాజ్కుమార్ (బంగారు పతకం), గజ్జివిజ్ఞాన్ (రజతం) లు తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని వారు వివరించారు. విద్యార్థులకు యోగాలో శిక్షణ నిచ్చిన కోచ్ వ్యాయామ ఉపాధ్యా యులు కమలాకర్ ను విద్యార్థులను ప్రాథమిక పాఠశాల పుధానోపాధ్యాయులు టి. శ్రీనివాస్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రఘు, సోంబాబు శర్మ- అనిత, విజయ, కిరణ్మయి, విజయ్ కుమార్, వసంతలను అభినందించారు.

## వేర్వేరు ప్రమాదాలలో ఇద్దరి మృతి

**అశ్వారావుపేట, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట నియోజకవర్గంలో బుధవారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలు, రెండు కుటుంబాలను తీవ్ర విషాదంలో ముంచాయి. మొదటి ఘటన దమ్మపేట కు చెందిన శేషగిరి నాగేశ్వరరావు,(65) కూరగాయలు అమ్ముకునే వ్యక్తి, తన టీవీఎస్ మోటార్ సైకిల్పై అప్పారావుపేట రోడ్ నుంచి ఇంటివైపు వెళ్తుండగా, స్థానిక నాగేంద్ర స్వామి గుడి వద్ద ఘోర ప్రమాదం జరిగింది. పాల్వంచ వైపు వేగంగా వస్తున్న కూల్ డ్రింక్స్ వాహనం, అతడిని తప్పించబోయి అదుపు తప్పి, డివైడర్ ఎక్కి, వ్యక్తిని ఢీకొట్టి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్పై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, మృతదేహాన్ని అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు. రెండవ ఘటన అశ్వారావుపేట మండలం నారంవారి గూడెం వద్ద చోటు చేసుకుంది. బైక్పై వెళ్తున్న వ్యక్తిని ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో అతను తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ రెండు దుర్ఘటనలు అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలను తీవ్రంగా కలిచివేశాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ప్రస్తుతం పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



## కలుషిత జలాలు తాగి 18 గేదెలు మృతి

### రెండు లక్షల సాయం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు

**జిన్నారం, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** జిన్నారం మండలం కిష్టయిపల్లి గ్రామంలో ఇటీవల కలుషిత వ్యర్థ జలాలు తాగి సుమారు 18 గేదెలు మృతి చెందాయి. బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి, జిన్నారం మాజీ జడ్పీటిసి బాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ ప్రకాష్ చారీ, మండల నాయకులు కలిసి బాదితులు బషెట్టి వీరమణి, సంతోష్ లకు సుమారు రెండు లక్షల ఆర్థిక సాయం అందజేశారు. గత కొన్ని రోజుల నుంచి వ్యర్థ పదార్థాలను చెరువులో వదలడంతో మూగజీవులు మృత్యువాత పడుతున్నారని వారు తెలిపారు. కాలుష్యంతో ప్రజలు అనారోగ్యానికి పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్యం విడుదల చేస్తున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, జిన్నారం బీఆర్ఎస్ ప్రెసిడెంట్ రాజేష్, మాధారం మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, జిన్నారం సోషల్ మీడియా ఇంచార్జి భీం రావ్, తదితరులు పాల్గొన్నారు.

## మైత్రి మైదానంలో 68వ స్కూల్స్ గేమ్స్

### మండల స్థాయి క్రీడోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం



**పటాన్ చెరు, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** విద్యతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన 68వ స్కూల్స్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడోత్సవాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని కోరారు. క్రీడల ద్వారా శారీరకదారుఢ్యం, మానసిక ఉల్లాసంతో పాటు భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మండల విద్యాధికారి పీపీ రాథోడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఎస్.జి.ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి గోసుద్దిన్, సీనియర్ నాయకులు అఫ్జల్, ప్రమోద్ గౌడ్, వెంకటేష్, మల్లారెడ్డి, శ్రీ పాల్ రెడ్డి, ఇమ్రాన్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సందర్శించిన చైర్మన్ రియాజ్



**పాలకుర్తి, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ బుధవారం పాల కుర్తి గ్రంథాలయ శాఖను సందర్శించారు. గ్రంథాలయ శాఖ నిర్వహణ తీరు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయానికి నిత్యం వస్తున్న పాఠకుల సంఖ్యను అడిగి తెలుసుకుని గ్రంథాలయ భవనాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ప్రస్తుత రుణంలో ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీపడుతున్న విద్యార్థుల కోసం కావలసిన పుస్తకాలను అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సుధీర్ కుమార్ కమ్మగాని శ్రవణ్ కుమార్ రామచందర్, శ్రవణ్, దామోదర్ నరేష్, ఉపేందర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## గల్లా సమక్షంలో హీరో సుమన్ జన్మదిన వేడుకలు





తిరుపతి అగస్ట్ 28(నిఘా న్యూస్): సుప్రసిద్ధ నటుడు తెలుగు సినిమా హీరో సుమన్ తల్వార్ జన్మదిన సందర్భంగా తిరుపతి సమీపంలోని కరకంబాడి నందు గల గల్లా అరుణ కుమారి స్వగృహం నందు అమర రాజా ఫౌండర్ చైర్మన్ గల్లా రామచంద్ర నాయుడు మాజీ మంత్రివర్యులు గల్లా అరుణ కుమారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు, అనంతరం గల్లా రామచంద్ర నాయుడు గల్లా అరుణ కుమారి దృశ్యాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అమర రాజా సంస్థ ఉద్యోగులు సుమన్ అభిమానులు పాల్గొన్నారు.

## మౌలాలీలో సమస్యలు పరిష్కరించాలి

### జలమండలి ఎండీకి వివరించిన కార్పొరేటర్ సునీత యాదవ్



**మల్కాజిగిరి, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ మౌలాలీ డివిజన్ పరిధిలో యూజీడీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీయనుకోవాలని కోరుతూ డివిజన్ కార్పొరేటర్ సునీత యాదవ్ హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ ఎండీ అశోక్ రెడ్డికి కలిసి వినతి పత్రం ఇచ్చారు. పీబీ సూర్యనగర్ కాలనీ, ఆర్కే హెచ్, వి వి గార్డెన్, సంతోషిమా నగర్, లక్ష్మీ నగర్, సాయినాధపురం తదితర కాలనీల్లో సమస్యలు ఉన్నాయని, గతంలో అనేక వినతులు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదని ఈ సందర్భంగా కార్పొరేటర్ వివరించారు. దీర్ఘ కాలంగా ఉన్న సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని వినతి పత్రంలో కోరారు.

## శుభ కార్యాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ



**ఖమ్మం, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** బి.ఆర్.ఎస్ మాజీ లోక్ సభ పక్ష నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం ఖమ్మం జిల్లాలో పర్యటించారు.ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన మల్లీడి నిర్మల వెంకటకోటయ్యల కుమార్తె వివాహం బుధవారం సాయంత్రం జరగనుండగా వారి నివాసానికి వెళ్లిన నామ నాగేశ్వరరావు వారి సతీమణి నామచిన్నమ్మపెళ్లి కుమార్తెను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అలానే యస్.ఆర్ గార్డెన్స్ నందు జరుగుతున్న మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం మనువడు వెంకటసాయి అఖిల్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం హెూటల్ యస్ పార్క్ నందు జరుగుతున్న వడ్లమూడి వెంకట్రావు,మాలతిల కుమార్తె అభినయ వివాహ నిశ్చితార్థ వేడుక కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో ఆయన వెంట ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్, మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, అడ్వకేట్ పోట్ల మాధవరావు,కోలేటి ప్రభాకర్ రావు,నామ రామారావు, నామ సుధాకర్,రావూరి కోటేశ్వరరావు, రావూరి మాధవరావు, ఉన్నం అప్పారావు,నన్నక నాని, బిఆర్ఎస్ నాయకులు జొన్నలగడ్డ శ్రీధర్, గుడిబోయిన దర్గయ్య, శంకర్, కూరపాటి నరేందర్, మల్లేదు కృష్ణయ్య గౌర్రాజు శంకర్రావు, మోరంపూడి ప్రసాద్, నాగసాయి, నగేష్, పిల్లి చిన్ని కృష్ణ,లింగరాజు, దిశ కమిటీ మాజీ సభ్యులు చింతలచెర్వు లక్ష్మి, పార్టీ మహిళా నాయకులు సకీనా, చిత్తారు ఇందుమతి,నామ సేవాసమితి సభ్యులు పాల్వంచ రాజేష్ ,రేగళ్ల కృష్ణప్రసాద్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా ఏపీయూడబ్ల్యూజేలో చీలిక

**తిరుపతి, అగస్ట్ 28 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) యూనియన్ చిత్తూరు జిల్లా శాఖ నిట్ట నిలువునా చీలింది. ఏడేళ్ల అనంతరం ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ ఎన్నిక చిత్తూరులో బుధవారం చేపట్టారు. యూనియన్ బైలా నియమ, నిబంధనలకు విరుద్ధంగా ఈ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగడంలేదని, సభ్యత్వ నమోదు,ఓటర్ల నమోదు లేకుండా హడావుడిగా ఎన్నికలకు వెళ్తున్న సంఘటనలపై జిల్లాలోని పలువురు జర్నలిస్టులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ కమిటీ ఎన్నికలు వాయిదా వేయాలని ఎన్నికల అధికారులకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ సభ్యత్వ నమోదు చేపట్టాలని, జిల్లాస్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించిన అనంతరం ఎన్నికల అధికారులను నియమించి తదుపరి ఎన్నికలు చేపట్టాలని పలువురు జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ ప్రతిపాదనకు ఎన్నికల అధికారులు స్పందించక పోవడంతో ఏపీయుడబ్ల్యూజేలో చీలిక అనివార్యమైంది. ఈ క్రమంలో భారీ ఎత్తున జర్నలిస్టులు ఏపీయూడబ్ల్యూజేకు మూకుమ్మడిగా రాజీనామాలు చేసి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీయూడబ్ల్యూజే) లో చేరారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నూతన శాఖ ఎన్నిక.. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్ )రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఆ యూనియన్ చిత్తూరు జిల్లా శాఖ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.చిత్తూరు నగరంలో జరిగిన ఎన్నికల్లో ఏపీడబ్ల్యుజేఎఫ్ జిల్లా కన్వీనర్ గా కడియాల వరదరాజులు చిత్తూరు, కో-కన్వీనర్ లగా ఆర్చంద్ పూతలపట్టు నియోజకవర్గం,ఎస్సలీం పుంగనూరు నియోజకవర్గం, నీరజాక్షులు గంగాధరనెల్లూరు నియోజకవర్గం, కుమార్ కుప్పం నియోజకవర్గం, జయప్రకాష్ చిత్తూరు, భాగ్యరాజ్ నగరి నియోజకవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన కన్వీనర్,కో, కన్వీనర్లకు ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఎన్నికైన కమిటీ ప్రతినిధులనుఏపీడబ్ల్యూజేఎఫ్సభ్యులు,పాత్రికేయులు అభినందించారు. జిల్లా కలెక్టర్, జెసి, చిత్తూరు ఎంపీ, జిల్లా ఎస్పీలను కలిసిన ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు నూతనంగా ఎన్నికైన ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు, యూనియన్ సభ్యులు, పలువురు జర్నలిస్టులు బుధవారం మధ్యాహ్నం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ విద్యాధరి, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు,చిత్తూరు జిల్లా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి నూతన కమిటీ ప్రతినిధులు పుష్పగుచ్చాలను అందజేసి దుస్సాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జెసి, ఎస్పీ, ఎంపీఏపీడబ్ల్యూజేఎఫ్నూతనకార్యవర్గప్రతినిధులను అభినందించారు. జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి పరిష్కరింపజేసేందుకు తమ వంతు పాత్రను చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. కాగా కలెక్టర్ ను కలిసిన ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులలో వరదరాజులు, కృష్ణ, జయరాజ్, కేశవులు, జయచంద్ర, గంగాధర్, సెవెన్ హిల్స్ మురళి, ప్రకాష్, కృపానందరెడ్డి, మురళి, ధరణిప్రసాద్, కుభేంద్రన్, నాగరాజు, గౌరీప్రసాద్, చిన్న, చంద్ర, బాలసుబ్రమణ్యం, దాము,దినేష్, రాజేంద్రనాయుడుఉదయ్, కమలాపతి తదితరులు ఉన్నారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలి

- అసాంఘిక కార్యక్రమాలు చేపడితే నిర్వాహకులపై కేసు తప్పదు
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. బుధవారం సాయంత్రం ఉప్పల్ రామస్వామి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో మండప నిర్వాకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడారు.మండపాల నిర్వాహకులు పోలీసులు సూచించిన నిబంధనలు పాటించాలని అన్నారు. మండప నిర్వాహకులకు ఎలాంటి సమస్యలు ఉన్న తాను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. అనంతరం మల్కాజ్గిరి ఏసీపీ చక్రపాణి మాట్లాడుతూ నిబంధనలకు లోబడి గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని అందుకు నిర్వాహకులకు పోలీసుల పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై పాటించవలసిన నియమ నిబంధనలపై దిశ నిర్దేశం చేశారు. మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకుల దేనని ,ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు తప్పకుండ ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాల ఏర్పాటు వలన ఏ చిన్న సంఘటన జరిగిన గుర్తించవచ్చు అన్నారు. మండపాల వద్ద మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే వారితో పాటుగా మండపాల నిర్వహకులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం ఉప్పల్ సీఐ ఎం.ఎలక్షన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మండపం వద్ద విధిగా పాయింట్ బుక్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పోలీస్ అధికారులు,బ్లూ కోల్ట్ సిబ్బంది తరచు మండపాలు తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ఇనుప వస్తువులతో మండపాలు ఏర్పాటు చేయవద్దని,షాట్ సర్క్యూట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి మండపాల నిర్వహకులు విద్యుత్ శాఖ అనుమతి తీసుకోవాలని సూచించారు. నవరాత్రి వేడుకలు సందర్భంగా మండపాల వద్ద, నిమజ్జనం సమయంలో డి. జే లకు అనుమతి లేదని పోలీస్ శాఖతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు జెట్ట కిషోర్, కంది కంటి అశోక్ కుమార్ గౌడ్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కే. ప్రదీప్ రెడ్డి,మాజీ అధ్యక్షులు భాషపల్లి నిరంజన్ చారి, ఏమండ్ల రామ్ రెడ్డి సీనియర్,నాయకులు సుక్క కిరణ్, చింతల నరసింహా రెడ్డి , గౌరిగే ఐలేష్, శ్రీనివాస్ చారి, బద్దం జ్ఞానేశ్వర్ గౌడ్, సురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పంగ మహేందర్ రెడ్డి, బూత్కూరి రాము, బోరంపేట రాము, ఆనంద్, అనిల్ రెడ్డి, బాలరాజు ఆలే నరేందర్ తదితరులు పాలొన్నారు.

# ఖమ్మంలోనూ హైడ్రా ప్రకంపనలు

### ముక్తకంఠంతో జిల్లాకు ఆహ్వానిస్తున్న ప్రజలు




**ఖమ్మం, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** అక్రమంగా చెరువులు,శిఖం భూములు, నాలాలు కబ్జా చేసి చేపట్టిన నిర్మాణాలపై జీహెచ్ఎంసీ పరిధిలో హైడ్రా దూకుడు పెంచిన విషయం తెలిసిందే. నిర్మాణం అక్రమమని,కబ్జా చేసి నిర్మించారని తెలిస్తే చాలు బుల్డోజర్ల సాయంతో వాటిని నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తుంది హైడ్రా. ఈ విషయంలో పలు రాజకీయ పక్షాలు, నాయకులు హైడ్రా పనితీరును మెచ్చుకోవడమే కాకుండా తమ జిల్లాలకు విస్తరించాలని వినతులు ఇస్తుండటంతో ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేస్తోంది. ఈ ప్రక్రియ ఒక్క హైదరాబాద్కు మాత్రమే పరిమితం చేయకుండా జిల్లాలో ఆక్రమణకు గురైన చెరువులను రక్షించాలన్న డిమాండ్ రోజురోజుకు పెరుగుతుంది.ఇప్పటికే అభిప్రాయ సేకరణ చేపట్టిన సీఎం అధికారులు అతి త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భూముల ధరలకు రెక్కలు రావడం ఎకరా భూమి కోట్ల రూపాయలు పలుకుతుండటంతో అక్రమార్కులు చెరువుల దగ్గర భూములను ఎంచుకుని ఎకరాల కొద్ది కొట్టేసిన విషయం స్పష్టం. హైడ్రా ఒకటి వస్తుందని, రానున్న రోజుల్లో తమకు ఇబ్బందులు తప్పవనే విషయం గుర్తించని అక్రమార్కులు జిల్లాలో అనేక చెరువులను కబ్జా చేశారు. వెంచర్ల పేరిట అనుమతులు తీసుకుని పక్కనే ఉన్న చెరువు భూములను, ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని విక్రయించారు. కొందరు ఏకంగా బహుళ అంతస్థుల నిర్మాణాలు చేపట్టారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ పరిధిలో హైడ్రా ఏర్పాటు చేయడంతో ఇక్కడి అక్రమార్కులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. జిల్లాలో హైడ్రా తరహా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నారా వస్తే ఎలా ఉంటుంది ఎవరెవరి మీద చర్యలు తీసుకునే అవకాశం ఉంది, ఏ ఏ చెరువులు కబ్జాకు గురయ్యాయనే విషయాల మీద అనేకమంది ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఏ ఇద్దరు రియల్టర్లు, రాజకీయ నాయకులు కలిసిన ఈ విషయం మీదే మాట్లాడుకోవడం విశేషం. ప్రధానంగా లకారం, మున్నేరు ఖమ్మంలో ప్రధానంగా లకారం చెరువు దాదాపు 200 పైగా ఎకరాల్లో విస్తరించింది. ప్రస్తుతం అది వంద ఎకరాలకు కుంచించుకుపోయిన ట్లు సమాచారం. లకారం ఖమ్మం నగరం నడిబొడ్డున ఉండటం. నాలుగు దిశలలో పూర్తిస్థాయిలో వివిధ నిర్మాణాలు చోటుచేసుకోవడం, అంతేకాకుండా ప్రభుత్వ భూమిని సంవత్సరాల కొద్ది లీజు పేరిట తీసుకుని భవనాలు నిర్మించుకుని వ్యాపారాలు చేయడంతో లకారం రూపురేఖలు మారిపోయాయి. మున్నేరు పరీవాహక ప్రాంతంలో కూడా అదే పరిస్థితి. ఎఫ్ టీఎల్, బఫర్ జోన్ లలో అనేక నిర్మాణాలు జరగడంతో వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ అక్రమ నిర్మాణాల కారణంగా వరదలు రావడం వందలాది కుటుంబాలను ప్రతీ ఏటా షెల్టర్లకు తరలించడం సాధారణంగా మారింది. ఈ ఆక్రమణల కారణంగానే ఏ చిన్నపాటి వర్షం వచ్చినా నగరం వరద ప్రవాహంలో మునిగిపోతుందని, అస్తవ్యస్తంగా మారుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ అనేక చెరువులు ఆనవాళ్లు లేకుండా పోయాయని, అన్ని నియోజకవర్గాల్లో ఈ పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. హైదరాబాద్ తరహాలో ఇక్కడ కూడా హైడ్రా లాంటి వ్యవస్థను ఏర్పాటు చేసి చెరువులను, ప్రభుత్వ భూములను పరిరక్షించాలని డిమాండ్ రోజురోజుకు పెరుగుతుంది. పార్టీలకతీతంగా మద్దతు అక్రమ నిర్మాణాలను కూల్చివేసి.. చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములను కాపాడుతున్న హైడ్రా విషయంలో కాంగ్రెస్ పార్టీ నుంచే కాకుండా ఇతర పార్టీల నుంచి కూడా పాజిటివ్ టాక్ వస్తుంది. సొంత ఎమ్మెల్యేలే తమ నియోజకవర్గాలను విస్తరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కొందరు రాష్ట్ర వ్యాప్తంగా ఈ సిస్టమ్ ను ఇంప్లిమెంట్ చేయాలని లేఖలు ఇస్తున్నారు. ఒక్క కాంగ్రెస్ పార్టీ నుంచే కాకుండా, ఇతర పార్టీల నుంచి కూడా ప్రశంసలు వస్తుండటంతో పాటు పలు సూచనలు కూడా చేస్తుండటంతో ప్రభుత్వం ఆ దిశగా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా వినతులతో తమ దగ్గరకు వచ్చిన ప్రజలతో మంత్రులు కూడా ఈ విషయమై ఆరా తీస్తు వాళ్ళ అభిప్రాయాలు కూడా తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అక్రమ కూల్చివేతల విషయంలో ప్రజలు, యూత్ ఏమను కుంటున్నారు. పర్యావరణ వేత్తల అభిప్రాయం ఏంటి భవిష్యత్లో జిల్లాలకు విస్తరిస్తే ఎలా ఉంటుంది. అనే విషయమై ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మెజార్టీ ప్రజలు అభిప్రాయం పాజిటివ్గానే ఉన్నట్లు టాక్ వస్తుంది. ఖమ్మం నుంచి అనేక ఫిర్యాదులు ప్రభుత్వ స్థలాల ఆక్రమణ, చెరువులు, కుంటల కబ్జా విషయంలో ఖమ్మం నుంచి ప్రభుత్వానికి అనేక ఫిర్యాదులు అందినట్లు సమాచారం. ఈ ఫిర్యాదులు ఆక్రమణ విషయంలోనే కాకుండా ఎలాంటి అనుమతులు లేకుండానే బహుళ అంతస్తులు నిర్మించారని, ప్రభుత్వ భూములు ఆక్రమించారని, వాటిని విడిపించే వ్యవస్థను జిల్లాలో ఏర్పాటు చేయాలని వినతులు ఇవ్వడం విశేషం. ప్రభుత్వ భూముల ఆక్రమణ, చెరువు భూముల్లో నిర్మాణాలు వ్యవహారంలో నాటి బీఆర్ఎస్ నాయకులతో పాటు, అధికారులు కీలక పాత్ర పోషించారని ఫిర్యాదులు అందినట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వ భూముల స్వాధీనం, అక్రమ నిర్మాణాల కూల్చివేతల విషయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించిన తర్వాత యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

## వర్షాలకు రోడ్ల పై నీరు నిలవకుండా తగిన చర్యలు

### ఆదేశాల చేసిన జిల్లా కలెక్టర్ గౌతమ్



**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** సాధారణ వర్షపాతానికి రోడ్ల పై నీరు నిలువకుండా నాలాల పూడికలు తీయడమే కాకుండా వర్షపు నీరు వెళ్లే మార్గలను క్లీయర్ చేయాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ విసి హాల్ లో జరిగిన జిల్లా రహదారి భద్రత సమావేశంలో అదనపు జిల్లా కలెక్టరు రాధికా గుప్తాతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్లు, ట్రాఫిక్, మున్సిపాలిటి, ఆర్ అండ్ బి,ఎన్.హెచ్.సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టరు సమీక్షా జరిపారు. జిల్లా లోని రోడ్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రమాద స్థలాలను గుర్తించి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టరు ఆదేశించారు. చిన్నపాటి వర్షానికి రోడ్ల పై నీరు నిలిచి ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్, ట్రాఫిక్ అధికారులకు కలెక్టరు సూచించారు. జిల్లాలోని ప్రమాదాలు జరిగే చోట్లను గుర్తించి ప్రమాదాల నివారణకు సరైన ప్రణాళిక రూపొందించి తద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 19యాక్సిడెంట్ బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని ట్రాఫిక్ ఎసిపి తెలుపగా, వాటికి తీసుకోవలసిన చర్యలను కలెక్టర్ వివరించారు. ఈ సంవత్సరం జరిగిన ప్రమాదాలు, మరణాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాలకు కారణలైన అధిక స్పీడు, ఇరుకైనరోడ్లు, ట్రాఫిక్ జామ్ వంటి అంశాల పై క్షుణ్ణంగా చర్చించారు. అవసరమైన చోట కల్వర్టులను ఏర్పాటు చేయాలని, రోడ్డు ప్రక్కన ఉన్న నాలాలను క్లీయర్ చేసి వర్షం నీరు ఆగకుండా చూడలని మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. రహదారుల వెంట వీధి దీపాలను ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగకుండా చూడాలన్నారు. అధిక నిధులు అవసరమైన పనులకు ప్రణాళికలు తయారు చేసి నివేదికలు పంపాలని కలెక్టరు సంబంధిత అధికారులకు ఆదేశించారు. సంబంధిత అధికారులందరు సమన్వయంతో పనులు చేపట్టాలని కలెక్టరు తెలిపారు. జిల్లా రహదారి భద్రతా అనే అంశం పై పాఠశాల విద్యార్థులతో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి క్యాంపెయిన్లు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ మల్కాజిగిరి ఏసిపి శ్రీనివాసరావు, ట్రాపిక్ రాచకొండ ఇన్స్పెక్టర్ ప్రదిప్ బాలు, ఎన్ హెచ్ 44 పిడి ఎల్.ఎస్ రావు, ఆర్ అండ్ బి డిఈఈ సరిత, ఏఈఈ శ్రీనివాసమూర్తి, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ వర్సిటీలో...

### డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభం



**ఖమ్మం, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** డా.బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ(యూజీ) బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో, పీజీ ఎంఏ, ఎంకామ్,ఎమ్మెస్సీ, బీఎల్ఎస్ఐఎస్సీ, ఎంఎల్ఎస్సీ తదితర డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 31వ తేదీలోగా ఆసక్తిగల అభ్యర్థులు ప్రవేశాలు పొందాలని హైదరాబాద్ లోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి దృశ్య శ్రవణ మాధ్యమం పరిశోధన, అభివృద్ధి కేంద్ర డైరెక్టర్, డీన్ సామాజిక శాస్త్రం ఆచార్య శ్రీనివాస్ వడ్డాణం, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ , ఎస్అర్ అండ్ బిజివిన్ అర్. కళాశాల, ఖమ్మం రీజినల్ కోఆర్డినేటర్ డా, వీరన్న, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి రసాయన శాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ దొడ్డపునేని కోటేశ్వరరావు లు తెలిపారు. బుధవారం స్థానిక ఎస్.ఆర్.అండ్ బిజిఎన్ఆర్ కళాశాలలోని అంబేద్కర్ యూనివర్సిటీ ఖమ్మం ప్రాంతీయ అధ్యయన కేంద్రాన్ని డైరెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా రీజినల్ కోఆర్డినేటర్ డా. వీరన్నతో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఓపెన్ యూనివర్సిటీ డీన్ సామాజిక శాస్త్రం ఆచార్య వడ్డాణం శ్రీనివాసరావు మాట్లాడుతూ, రెగ్యులర్ డిగ్రీ, పీజీ,డిప్లొమా కోర్సులు చేయలేని విద్యార్థులకు, గృహిణులకు,ఉద్యోగస్తులకు,వ్యాపారులకు,జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలనుకొనే వారందరికీ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 44 సంవత్సరాలుగా అందుబాటులో వుంటు నాణ్యమైన విద్య ను అందిస్తున్నదని తెలిపారు. యూనివర్సిటీ నాక్ - ఎ గ్రేడ్ ని సాధించిందని ఆయన అన్నారు.డిగ్రీ కోర్సులు సెమిస్టర్ సిస్టంలోను, పీజీ కోర్సులు ఇయర్వైజ్ స్కీంలో నిర్వహిస్తున్నామన్నారు. కాంటాక్ట్ తరగతులతో పాటు స్టడీ మెటీరియల్ ని అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. వివిధ వృత్తుల్లో పనిచేస్తూ ఓపెన్ వర్సిటీలో డిగ్రీ, పీజీ కోర్సులను పూర్తిచేసుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని స్టడీ సెంటర్లలో ప్రవేశాలు పొందేందుకుగాను విద్యార్హతలు, ఫీజులు, కోర్సుల వివరాలను ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. www.braouonline.in%; లేదా www.braou.ac.in లో వివరాలు పొందవచ్చని ఆయన అన్నారు.ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు ఈనెల 31వ తేదీలోపు ట్యూషన్ ఫీజు చెల్లించాలని యూనివర్సిటి అసిస్టెంట్ ప్రొఫెసర్ దొడ్డపునేని కోటేశ్వరరావు తెలిపారు. పూర్తి సమాచారం, సందేహాల నివృత్తి కోసం సమీపంలోని అధ్యయన కేంద్రాల్లో సంప్రదించాలని ఆయన అన్నారు. డిగ్రీ, పీజీ పూర్వవిద్యార్థులు రెండో, మూడో సంవత్సరంలో సకాలంలో ఫీజులు చెల్లించలేకపోయిన వారు 2015-16 నుంచి 2023-24 వరకు అడ్మిషన్లు పొంది ఉంటే వారు కూడా ఫీజులు చెల్లించేందుకు ఈనెల 31 వరకు గడువు ఉందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పాలిట శాపంగా మారిన కాంగ్రెస్

- ఒకవైపు మందుల కొరత,
- మరో వైపు బడుల మూత
- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మండిపాటు



**సంగారెడ్డి, ఆగష్టు 28 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ప్రజా పాలన పడకేసిందని బి అర్ ఎస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులకు మేలు చేసేందుకే 2 లక్షల రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పటం విడ్డూరంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో రైతులకు ఎక్కడ రెండు లక్షల రుణమాఫీ జరుగలేదని అన్నారు. రోజు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు.జిల్లాలో ప్రజలకు సమస్యలు పెరిగి పెటున్నవని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారిందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలు అధికారం కల్పించింది తమ సంక్షేమం కోసమేనేది మరువ రాదని హితువు పలికారు. రాష్ట్రం లో హైడ్రా పేరున లొల్లి పెట్టి రైతులను దారి మల్లిస్తున్నారని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు దొరకక రోగులు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. జిల్లా వైద్య శాఖ మంత్రి ఎక్కడ అని ప్రశ్నించారు. మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక పాఠశాలలు మూతపడే పరిస్థితి వచ్చిందన్నారు. విద్యా వైద్యం ప్రభుత్వ నిర్లక్షం వల్లే అటకెక్కుతున్నవని తెలిపారు. ఇంత జరుగుతుంటే ప్రభుత్వ యంత్రాంగం చోద్యం చేయడం తగదని మండిపడ్డారు.వానాకాలం మొదలైనప్పటి నుంచి పారిశుద్ధ్య నిర్వహణ అరకొరగా కొనసాగుతుందని ఆరోపించారు. ప్రభుత్వ పాలకుల అసమర్థత వల్లే నేడు పల్లెలు, పట్టణాల్లో దోమలు విజృంభిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజలు మలేరియా, డెంగీ వంటి సీజనల్ రోగాల భారిన పడి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలు వైద్య కోసం సర్కారు ఆసుపత్రులకు వెళ్తే అక్కడ మందులు దొరకడం లేదని అన్నారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి తో పాటు ప్రాంతీయ దవఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత ఉండటం ప్రభుత్వ దివాలాకోరు తనం నిదర్శనమన్నారు. కనీసం మూడు నెలల బఫర్ స్టాక్ మందులు ఆసుపత్రుల్లో ఉండేలా చూడాల్సిన అవసరం ప్రభుత్వం పై ఎంతయినా ఉందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు లేకపోవడంతో ప్రైవేటు దుకాణాల్లో మందులు, కొనుగోలు చేయాల్సిన దుస్థితి ప్రజలకు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వైద్య అధికారి ఏమి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి మండలంలో ఇక ఇంట ఇంటర్నేషనల్ పాఠశాల ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో డబ్బకొట్టి మరిచి పోయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యను సామాన్యులకు అందిస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు మూసివేసే విధంగా చేస్తున్నారని చింతా ప్రభాకర్ ఆరోపించారు. వెంటనే ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలన్నారు. ఇప్పటి వరకు పాఠశాలల్లో విద్యావాలంటీర్లను నియమించక పోవడం విచారకరమని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలల గడిచిన పాఠశాలల్లో టీచర్ల కొరత వల్ల విద్యార్థులు చదువుకు దూరమవుతున్నరన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నపుడు టీచర్ల కొరత లేదనీ పేర్కొన్నారు. విద్యావాలంటీర్లను నియమించి విద్యా బోధన కొనసాగించా లన్నారు. జిల్లాలోని 1247 పాఠశాలల్లో 1,111 ఉపాద్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే పాఠశాలల్లో విద్యాబోధన ఎలా సాగుతుందని పేర్కొన్నారు. విద్యా అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని వారు మేలుకోవలన్నారు. ప్రభుత్వం రాజకీయాలు చేస్తూ రోజులు గడిపేయడం పక్కన బెట్టలన్నారు. పిల్లలకు విద్య అందక భవిష్యత్తు ప్రశ్నార్థక మవుతుందన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రికి పాఠశాలల్లో విద్యా పతనమవుతున్న పట్టింపు లేక పోవడం విచారకా రమని పేర్కొన్నారు.ప్రభుత్వం కళ్లు తెరిచి ఆసుపత్రుల్లో మందులు, పాఠశాలల్లో విద్య వాలంటిర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ నాయకులు కసాల బుచ్చి రెడ్డి నరహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైల జలాశయం గేట్లు ఎత్తివేత

**శ్రీశైలం, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** నది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైల జలాశయానికి వరద ప్రవాహం పెరగటంతో డ్యాం రెండు గేట్లను ఎత్తి నాగార్జునసాగర్ కు జలవనరుల శాఖ అధికారులు నీటి విడుదలను ప్రారంభించారు.డ్యామ్ 6,7 గేట్ల ద్వారా 54 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.ఈ ఏడాది రెండోసారి శ్రీశైలం గేట్లను ఎత్తి నీటి విడుదలని ప్రారంభించారు.జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల ద్వారా 2,55,215 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలానికి చేరింది.

## సమయం లేని సమాజానికి... షార్ట్ ఫిలిమ్స్ తోనే చైతన్యం

**కళ్లకు కనిపించని వైద్య చికిత్సలోని మాఫియాను వెలికి తీయడమే లక్ష్యం**

**పూజా కార్యక్రమాన్ని ప్రారంభించిన రాజేంద్ర పల్నాటి**



**పంజాగుట్ట, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** సమాజంలో నిత్యం ఎన్నో చిత్రాలు వస్తుంటాయని, కాని సమాజంలో జరుగుతున్న దురాగతాలపై ప్రజల్లో అవగాహన కల్పించే షార్ట్ ఫిల్మ్ నిర్మించడం గొప్ప పరిణామమని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి అన్నారు. బుధవారం సోమాజిగూడలోని షార్ట్ ఫిల్మ్ పూజ ప్రారంభించారు. సమాజంలోని జరిగే అఘాయిత్యాలపై ఈ షార్ట్ ఫిల్మ్ ఉండబోతుందని దర్శకుడు శివనాగరాజు తెలిపారు. ఒక మహిళ వైద్యురాలికి, ఉన్మాదులకు మధ్య జరిగే సన్నివేశాలే ఇందులో ఉండ బోతున్నాయన్నారు. ఈ సినిమాను రమేష్‌బాబు కోమటి నిర్మిస్తున్నారు. ఈ నూతన షార్ట్ ఫిల్మ్ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ బృందం దేవేందర్ కొన్నె, ప్రదీప్ రెడ్డి, బత్తిని రాజేష్, హీరోయిన్ హేమ పెదకోట, ఎడిటర్ కేతన్ కంచర్ల, కెమెరామెన్ నవీన్ కుమార్ పొన్నాల, కలరింగ్ రామోజు మణికంఠ, అసిస్టెంట్ డైరెక్టర్ జాఫర్ వలీ, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళిని సందర్శించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



**వరంగల్, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళీ దేవస్థానాన్ని బుధవారం సాయంకాలం తెలంగాణా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సందర్శించారు. గవర్నర్ తో తెలంగాణా రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, సిరిసిల్ల రాజయ్య, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, నగర మున్సిపల్ కమీషనర్, అశ్విని తానాజీ వాకడే ఉన్నారు. ఆలయానికి విచ్చేసిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకి ఆలయ ఈఓ కె.శేషుభారతి, ప్రధానార్చకులు భద్రకాళి శేషు, వేదపండితులు, అర్చకులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా శ్రీగోకులంలోని గోవులకు గోగ్రాసం పెట్టి ఆది శంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించి ఆలయంలో అమ్మవారికి ప్రదక్షిణ జరిపి ధ్వజస్తంభం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మవారి సన్నిధానంలో కూర్చుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం గవర్నర్ మంత్రులకు, ప్రముఖులకు మహదాశీర్వచనం నిర్వహించి శేషవస్త్రములు బహుకరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ వరంగల్ జోన్ డిప్యూటీ కమీషనర్ టి.శ్రీకాంతారావు, అసిస్టెంట్ కమీషనర్ రామల సునీత తదితరులున్నారు.

## మడుగులో పడి ఇద్దరి యువకుల మృతి



**మాసాయిపేట్, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలోని క్వారి సమీపంలోని మడుగులో పడి ఇద్దరు యువకులు చనిపోయిన సంఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మాసాయిపేట గ్రామానికి చెందిన డప్పు నవీన్, నెల్లూరు రాము అనే ముగ్గురు యువకులు మంగళవారం కలిసి గ్రామ శివారులోని ఒక క్వారీ సమీప మడుగులో స్నానానికి వెళ్లారు. అయితే ఇద్దరు యువకులు గల్లంతు కాగా అతనితో పాటు ఉన్న మరో యువకుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ యువకుడు గ్రామానికి చేరుకొని విషయం కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో ఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు.. నీటమునిగి గల్లంతైన యువకులను గజ ఈతగాల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టగా ఇద్దరి యువకుల మృతదేహాలు లభించాయి. ఇద్దరి యువకుల మృతితో కుటుంబ సభ్యులకు రోదనలు మిన్నంటాయి.

# కవిత కడిగిన ముత్యం కాదు

- తెలంగాణ రాష్ట్రానికి మాయని మచ్చ
- కోర్టు బెయిల్ మాత్రమే ఇచ్చింది
- నిర్దోషిఅని తెల్చలేదు..?
- బిఆర్ఎస్ నాటకాలను ప్రజలు నమ్మరు
- లిక్కర్ స్కాంలో మళ్ళీ జైలుకు వెళ్ళడం ఖాయం
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మాణిక్ రావ్



**సంగారెడ్డి, ఆగస్టు 28(నిఘా న్యూస్):** లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవిత కు ఇచ్చింది బెయిల్ మత్రమే నని కోర్టు నిర్దోషి అని తెలుప లేదనీ బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాణిక్ రావ్ అన్నారు. బుదవారం మీడియాతో మాట్లాడుతూ కవిత కడిగిన ముత్యంల రాలేదని తెలంగాణ రాష్ట్రానికి పట్టిన మాయని మచ్చ పేర్కొన్నారు. ప్రజలు కల్పించిన అధికారం దుర్వినియోగం చేసి తీహార్ జైలుకు వెళ్ళిందని అన్నారు. రాబోవు రోజుల్లో ప్రజల ముందు దోషిగా నిలువ నున్నాదని తెలిపారు. తమ తప్పు ను కప్పి పంచు కోవడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.కోర్టు తగిన షరతులు విధించింది బెయిల్ ఇచ్చిందని పేర్కొన్నారు. ప్రజల్లో బి అర్ ఎస్ పార్టీ అంటేనే స్కాం ల పార్టీ అభిప్రాయం వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తరువాత బి అర్ ఎస్ పార్టీ రాష్ట్రంలో కాళేశ్వరం స్కాం, పోన్ ట్యాపింగ్ వ్యవహారంలో దోషులుగా ఉన్నారని, లిక్కర్ స్కాం లో దేశ వ్యాప్తంగా ఘనత బి అర్ ఎస్ నాయకులు సాధించిందని తెలిపారు. రాబోవు గ్రామ పంచాయితీ మున్సిపాలిటీ ఎన్నికలల్లో తమ ఉనికి చాటుటకే ఈ ప్రయత్నం చేస్తోందని అన్నారు.

తెలంగాణ రాష్ట ప్రజలు బి అర్ ఎస్ పార్టీ నాయకులు నాటకాలను నమ్మలేని తెలిపారు. ఏ తప్పు చేయలేని కడిగిన ముత్యం 165 రోజులు జైలులో ఎందుకు ఉందని ప్రశ్నించారు. డిల్లి ముఖ్యమంత్రి క్రేజీవాల్ జైల్ ఉన్నారని వారి నిర్దోషితత్వం రుజువు కాలేదని అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం పాలనలో స్కాం లకు తావు లేదనీ పేర్కొన్నారు. రాష్ట్రం లో అవినీతి రహిత పాలన బిజెపి తోనే సాధ్యమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో కాలయాపన చేయడానికేన్నారు. రాష్ట్రంలో మలేరియా డెంగీ జ్వరాలు పెరిగి పోతున్నావని వాటి పై ప్ర భుత్వం దృష్టి పెట్టాలని సూచించారు.తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.

# ఇల్లందు చెరువు కాలువ కబ్జా

**కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్**

**చోద్యం చూస్తున్న అధికారులు**



**ఇల్లందు, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ పరిధిలో గల ఇల్లందులపాడు పోషమ్మ గుడి వెనక ఉన్నటువంటి కాలువను కబ్జారాయుళ్లు దర్జాగా కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. వర్షా కాలంలో ఈ కాలవ గుండా వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తూ బుగ్గ వాగులో కలుస్తుందని అలాంటి కాలువను మూసేస్తూ కొందరు సిమెంట్ పిల్లర్లతో నిర్మాణాలు చేపడుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 2020 కలెక్టర్ వైవి రెడ్డి.రెండో వార్డ్ నందు పోషమ్మ గుడి ప్రక్కన ఉన్న స్థలానికి ఎన్నో వివాదాలు రావడంతో ఇల్లందు తహసిల్దార్ కార్యాలయం,ఇల్లందు మున్సిపాలిటీ కి ఆర్.సి నెంబర్ ఇ2 /3153/2020 జిల్లా కలెక్టర్ నోటీసులు పంపారు.అట్టి భూమిని స్లామ్ వాటర్ పోయే విధంగా ఉంచాలి తప్ప నిర్మాణాలు చేపట్టరాదని అక్కడ ప్రభుత్వ స్థలం అని బోర్డు ఏర్పాటు చెయ్యాలని గతంలో ఉన్న కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. అట్టి ఉత్తర్వులను బేకతార్ చేస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం, ఇల్లందు మున్సిపల్ కార్యాలయం వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఈరోజు వరకుఎలాంటి బోర్డులు ఏర్పాటు చెయ్యలేదంటున్నారు. స్లమ్ యాక్ట్ ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు కడుతున్న వారిపై చర్యలు తీసుకోకపోవడంపై అంతర్యం ఏమిటో అంటున్నారు.రానున్న తరుణంలో చెరువు అలుగు పడితే అలుగుపడ్డ నీళ్లు వాగులో వెళ్లే విధంగా చూడాలంటున్నారు.అక్రమ నిర్మాణాలకు పర్మిషన్ కానీ మున్సిపాలిటీ టౌన్ ప్లానర్స్ కానీ ఎటువంటివి ఇవ్వకూడదని ప్రజలు కోరుతున్నారు. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాల కట్టడాలపై ఉక్కు పాదం మోపి కూల్చి వేస్తుంటే ఇల్లందులో మాత్రం దానికి భిన్నంగా అధికారులు వ్యవహరిస్తున్నారంటూ వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి కబ్జాలు చేసి నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకొని వాటిని నిలుపుదల చేసి తొలగించాలని కోరారు.

### మాజీ చైర్మన్ బొందికి...

# తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ సవాల్

**అభివృద్ధి పనులపై చర్చకు సిద్ధం కండి**

**ఇంటి పన్ను, ఫంక్షన్ హాల్ పన్ను కట్టకుండా, ఎఫ్‌టిఎల్ ప్రాంతంలో కాలేజీ నిర్మించారని ఆరోపణలు**



**తూప్రాన్, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక దర్నాల పేరిట ప్రజల మనోభావాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ కు తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం వేదిక ద్వారా మేము సవాల్ విసురుతున్నాం నిజంగా మీరు ప్రజల పక్షాన నిలబడ్డ నాయకుడైతే బహిరంగ చర్చకు సిద్ధం కావాలని మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి హెచ్చరించారు. వాస్తవానికి మీ ఇంటి పన్ను, ఫంక్షన్ హాల్ పన్ను, నేటికీ కట్టలేదని మీరు నిర్మించిన కాలేజీ ఎఫ్ టి ఎల్ ప్రాంతంలో నిర్మించారని గతంలో మీరు ఉన్నప్పుడు పర్మిషన్ల పేరిట దండుకున్నారని దుయ్యబట్టారు. వీరితో పాటు వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ లోని 16 వార్డుల్లో ఎక్కడైనా నూతన సిసి రోడ్ల నిర్మాణం చేశారా ఏ రకమైన అభివృద్ధి చేశారో మీరు బహిరంగ చర్చలో వివరించాలంటూ మీకు అనుకూలమైన కొన్ని వార్డులకి అభివృద్ధిని పరిమితం చేశారని విమర్శించారు. మున్సిపల్ వైస్ ఏదైతే మీరు అంటున్న 25 కోట్ల రూపాయలను ఎవరు తీసుకోలేదని అభివృద్ధి నోచుకోని కొన్ని వార్డులలో అభివృద్ధి పనులను కొనసాగించే విధంగా 16 కోట్ల పైచిలుకు రూపాయలతో నివేదికను తయారుచేసి మున్సిపల్ కమిషనర్ వద్ద ఉంచామని తెలిపారు. మున్సిపల్ లో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశాలకు రాకుండా విషయం తెలుసుకోకుండా ధర్నాల పేరట బురదజల్లే ప్రయత్నం చేస్తున్న మీరు సమావేశాలకు హాజరు కావాలని పూర్తి విషయాలు సమావేశంలో చర్చలు జరుగుతాయని వివరిస్తూ గతంలో మీరు చేసిన అభివృద్ధి మీకు అనుకూలమైన వార్డులకే పరిమితం చేశారని మిగతా వార్డులను కౌన్సిలర్లను పట్టించుకున్న పాపన్న పోలేదని మిగత కౌన్సిలర్లు ప్రజలు ఎన్నుకున్న నాయకులు కారా అని వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ మీడియా ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ రాముని గారి శ్రీశైలం గౌడ్, పల్లెర్ల రవీంద్ర గుప్తా, రవీందర్ రెడ్డి, బానోతు రాజు, భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా పూజలమ్మ విగ్రహా ప్రతిష్ట

**హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్**



**గోకవరం, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** గోవిందపురం గ్రామ శివారు పూజలమ్మ తల్లి వనదేవత అమ్మవారి విగ్రహా ప్రతిష్ట మహోత్సవం నూతన ఆలయ ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ప్రతిష్ట మహోత్సవాన్ని అవతార్ శ్రీ వేధానంద సరస్వతీ గురువు గొట్టేముక్కల సూర్యనారాయణ వర్మ చేతుల మీదుగా నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వారిని ఆలయ కమిటీ వారు ఘనంగా సత్కరించి వేద పండితుల ఆశీర్వాదం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ 200 సంవత్సరాలుగా ఉన్న ఈ ఆలయం స్థానంలో నూతనంగా ఆలయం నిర్మించడం శుభపరిణామం అన్నారు. అదేవిధంగా గొట్టిముక్క సూర్యనారాయణ వర్మ ఈ ఆలయ నిర్మాణం కోసం కృషిచేసి పూర్తి చేసిన ఘనత ఆయనకే చెందుతుందని రెండు ఎకరాల పొలం కూడా అమ్మవారికి అందించడం జరిగిందని ఆయన పూర్వీకుల ద్వారా సంక్రమించిన వైద్యాన్ని అందరికీ అందిస్తూ ఈరోజు గొప్ప పేరు ప్రఖ్యాతలతో పాటు ఉచితంగా అందరికీ ఆరోగ్యాన్ని అందించేందుకు అనేక మూలికలతో అనువంశిక వైద్యం అందిస్తున్న ఆయన అమ్మవారి ఆశీస్సులతో మరి ఎంతో మందికి వైద్య సేవ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణకర్త వర్మ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి పుట్టి పెరిగిన ఊరికి రుణం తీర్చుకోవాలన్న ఉద్దేశంతో ఈ గుడి నిర్మాణానికి సహాయ సహకారాలు అందించామని సంతానం లేనివారుఈ అమ్మవారి దర్శనం చేసుకుని సంతానం కోరుకుంటే సంతానం కలుగుతుందని ప్రతి సంవత్సరం అమ్మవారి జాతర స్వయంగా నేనే జరిపిస్తానని వర్మ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కందుల చిట్టిబాబు, కమ్మిల వెంకటేశ్వరరావు, జీవివి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## లీజు పూర్తయిన క్రషర్.. ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి

**తహసిల్దార్ కు బీఎస్పీ కాంగ్రెస్ నేతల ఫిర్యాదు**



**అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్ట్ 28(నిఘా న్యూస్):** లీజు గడువు పూర్తయినా అక్రమంగా ప్రభుత్వ భూమిలో కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్న క్రషర్‌పై జరిమానా విధించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని బుధవారం బీఎస్పీ, కాంగ్రెస్ నేతలు తహసిల్దార్ రవీందర్ దత్తుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబ్దుల్లాపూర్ మెట్ మండలం, గౌరెల్లి గ్రామ పరిధిలోని 7 ఎకరాల 20 గంటల ప్రభుత్వ భూమిని లీజుకు తీసుకుని జనప్రియ ఇంజనీర్ సిండికేట్ క్రషర్ నడుపుకొని కొన్ని వేల కోట్ల రూపాయలు సంపాదించుకున్నారు. 2011 సంవత్సరంలో ఈ ఇంజనీర్ సిండికేట్ క్రషర్ లీజు గడువు పూర్తయి14 సంవత్సరాలు అవుతున్నా, అలానే డస్ట్, కంకర, రాళ్ళను అమ్ముకుని కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్న ఇంజనీర్ సిండికేట్ యాజమాన్యంపై జరిమాన విధించి, ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్, చిత్రం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెంచల దన్ రాజ్, చెంచల చిరంజీవి తహసిల్దార్ కు పిర్యాదు చేసారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయండి

**ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న చాపర్తి కుమార్ గాడ్గే**

**బీసీ డిక్లరేషన్ కు డిబిఎఫ్ నేతల మద్దతు**



**వరంగల్, ఆగస్టు 28 (నిఘా న్యూస్):** రాజ్యాంగం ప్రకారం బీసీలకు దక్కాల్సిన రిజర్వేషన్లను ప్రభుత్వంలో న్యాయబద్ధమైన వాటాను వారికి దక్కకుండా అన్ని రాజకీయ పార్టీలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్,జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ మండిపడ్డారు. బీసీల రిజర్వేషన్ ను 42 శాతానికి పెంచాలని, కామారెడ్డి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ జిల్లా గీసుకొండ మండల కేంద్రంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే ఆమరణ నిరాహార దీక్షకు డిబీఎఫ్ తరపున మద్దతు ప్రకటించి వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా చాపర్తి కుమార్ గాడ్గే ఆమరణ నిరాహార దీక్ష చేస్తుంటే ప్రభుత్వం, సీఎం,మంత్రులు నిమ్మకు నీరు ఎత్తన్నట్లు వ్యవహరిస్తున్నారని, ఆయన ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుందని, బీపీ షుగర్ లెవెల్ పడిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చాపర్తి కుమార్‌కు ఏదైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని, వెంటనే ప్రభుత్వం దిగివచ్చి బీసీల రిజర్వేషన్లు 42శాతం పెంచుతూ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేస్తామని ప్రకటించాలని లేనిపక్షంలో దళిత సామాజిక ప్రజా సంఘాలు, బీసీ సంఘాల ఆధ్వర్యంలో మరో పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామ్మూర్తి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కోకన్వీనర్ సోమిరెడ్డి శ్రీనివాస్,బీసీ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధర్మపురి రామారావు,పిడిఎస్ యూ నాయకులు గుంటుక నవ్య ముదిరాజ్, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ జిల్లా కన్వీనర్ ఐతం నగేష్ పటేల్,తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక నాయకులు నవరత్న ఆనంద్, దార సూరి, దేవేందర్ రెడ్డి,గోపనబోయిన రాజు,పైస్ల వెంకటయ్య, ఎండి అంకుష్ వలి, డిబిఎఫ్ నాయకులు మోరి ఐలయ్య, పోలేపాక మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com